
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 28, మార్చి 2023 | 16 పేజీలు




## పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**అన్ని కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు**

సూర్యాపేట, మార్చి 27, ప్రభాతవార్త:
జిల్లాలో ఏప్రిల్ 3 నుండి 13 జరిగే పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యశాఖాదికారులను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ 2లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్ — సా॥ 06 : 31

సహర్ — ఉ॥ 04 : 48



## ఉపాధి హామీ కూలీలపై..

# సీతకన్ను

**పనిచేసే చోట సౌకర్యాలు కరువు**

**ఈ ఏడాది వేసవి అలవెన్స్ బంద్**

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త
ఉపాధి హామీ కూలీలు పనులు చేసే చోట కల్పించాల్సిన సౌకర్యాల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. గుడారాలు లేకపోగా మెడికల్ కిట్‌లు కానరావడం లేదు. పనికి వచ్చే వారిని ప్రోత్సహించేందుకు వేసవిలో ఇవ్వాల్సిన అలవెన్సులను గత ఏడాది నుండి ఇవ్వడం లేదు. దీంతో కూలీలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 3,75,626 జాబ్ కార్డులను జారీ చేయగా వీటి 2,68,479 మంది కూలీలుగా నమోదు చేసుకున్నారు. 52,69,909 పని దినాలు ఉపాధి కల్పించారు. కూలీలకు రూ. 75.86 కోట్లు, సామాగ్రికి రూ. 22.97 కోట్లు మొత్తం ఈ సంవత్సరంలో రూ. 98.83 కోట్లు కేటాయించినట్లు డిఆర్‌డి ఎపిడి కాళిందిని తెలిపారు. వీరంతా ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఉండేందుకు స్థానికంగా పని కల్పించేందుకు 2005-06లో అప్పటి యుపిఎ ప్రభుత్వ హయాం లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా జాబ్‌కార్డు కలిగిన వారందరికీ ఏడాది కనీసం 100 పనిదినాలను కల్పించాలని చట్టంలో పేర్కొన్నారు. ఆ మేరకు గ్రామాల్లో సభలు నిర్వహించి పనులను గుర్తించి, కూలీలకు పనులు కల్పిస్తున్నారు. సాధారంగా చెరువుల్లో పూడిక మట్టి తీయడం, కాలువలు తవ్వడం, కాంటూరు కందకాలు తీయడం, మొక్కలు నాటడం, పొలాల 2 లో..



## మచ్చుకైనా కనిపించని..

# ఏకగ్రీవ నజరానా

**మరికొద్ది నెలలో ముగియనున్న పదవి కాలం**

**సర్పంచ్‌లకు తప్పని ఎదురుచూపులు**

**రూ.59.25 కోట్ల నిధుల బకాయిలు**

గుండాల ప్రభాతవార్త: మరికొద్ది నెలల్లో పదవీ కాలం ముగుస్తున్నా ఏకగ్రీవ గ్రామాలకు నజరానాకు అతీగతి లేకుండా పోయింది. వివరాల్లోకి వెళితే ప్రశాంతవాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించుకుంటే ప్రభుత్వం నజరానాలు ప్రకటించింది. ఎన్నికలు నిర్వహించి నాలుగేళ్లు గడిచిపోతున్నా సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చక పోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకున్న పాలకవర్గాల నుండి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2 లో..




వివరాలు 2 లో..

## చెరుకు, కోమటిరెడ్డిల మధ్య వర్గపోరు

**దీక్ష మధ్యలోనే వెనుదిరిగిన వెంకట్‌రెడ్డి అనుచరులు**


నల్లగొండ టౌన్, మార్చి 27 ప్రభాతవార్త
నల్లగొండలో మరోసారి టిపిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనుచరుల మధ్య వర్గపోరు రాజుకుంది. సోమవారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడి యారం సెంటర్‌లో రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు వ్యవహారంపై



2లో...

## బాలల సంరక్షణ కమిటీ ఏర్పాటుకు శ్రీకారం

ప్రభాతవార్త, నల్లగొండ
ఉజ్వల భవితకు పునాది బాల్యం, ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా చిన్నారులు ఎదగాలి. కొన్నిచోట్ల క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఆడపిల్లలను సంతానం కలిగి, ఆర్థిక ఇబ్బందులున్న వారు 18ఏళ్లు నిండకుండానే తమ పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకొచ్చి చిన్నారుల మోమున చిరునవ్వు పూయించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా బాలల సంరక్షణ కమిటీల ఏర్పాటుకు 2లో...




## మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రజలకు వివరించాలి

**నకిరేకల్‌లో జరిగిన ర్యాలీలో తమ్మినేని వీరభద్రం, చెరుపల్లి**

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ/ నకిరేకల్,
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రజలకు వివరించాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యురాలు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రబుత్వం



# ఉపాధి హామీ కూలీలపై సీతకన్ను

(మొదటి పేజీ తరువాయి..)

వదకు ఫార్మేషన్ రోడ్లు నిర్మించడం తదితర మట్టి పనులను కూలీలకు కల్పిస్తారు. ఈ పథకం ద్వారా కేటాయించే నిధుల్లో 60 శాతం కూలీ పనులకు, 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ పనులకు నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. పనులకు వచ్చే కూలీలకు పనులు చేసే చోట పలు సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. వేసవి కాలంలో ఎండ వేడిని తట్టుకునేందుకు మధ్య మధ్యలో నీడకు వెళ్లేందుకు గాను భోజనాలు చేసేందుకు గతంలో టెంట్ కవర్లను అందజేశారు. ఆ కవర్లతో పనిచేసే చోట గుడారాలు వేసుకుని వాటి కింద సేద తీరడంగానీ, భోజనాలు చేయడం గానీ చేసేవారు. మూడేళ్లుగా పనిచేసే చోట గుడారాలు కానరావడం లేదు. గడ్డపారలు, పారలతో పనులు చేస్తుంటారు. కాబట్టి అప్పుడప్పుడు కూలీలకు గాయాలవుతుంటాయి. అలాగే వేసవిలో డీహైడ్రేషన్‌కు గురవుతూ ఉంటారు. ఇందుకోసం మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచేవారు. ఒక్కో మెడికల్ కిట్‌లో అయోడిన్ బాటిల్, బ్యాండేజీ, దూది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఇతరత్రా మందులు అందులో ఉంటాయి. కానీ ఆ మెడికల్ కిట్‌లు లేక ఆరేడు సంవత్సరాలు గడుస్తుంది. చివరగా 2016 వరకు మెడికల్ కిట్లను ఇచ్చారు. ఆ తరువాత నుండి ఇప్పటి వరకు ఇవ్వలేదు. అలాగే కూలీలకు బలమైన గాయాలైతే వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేందుకు రూ. 2 వేలు అలవెన్సులు ఇచ్చేవారు. అవి కూడా ఇవ్వడం లేదు. వంద పనిదినాలు పూర్తి చేసుకున్న కూలీలకు గడ్డపారలతో పాటు తట్ట, పారలను ఉచితంగా అందజేసేవారు. నాలుగేళ్ల నుండి వీటిని కూడా ఇవ్వడం లేదని కూలీలు చెబుతున్నారు.

### జాడలేని లేని అలవెన్సులు:

వేసవిలో ఎండ వేడిని భరించలేక ఉపాధి హామీ కూలీలు ఎక్కువగా పనులకు రాకపోవడంతో వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేకించి అలవెన్సులు ఇచ్చేవారు. గత ఏడాది నుండి ఆ అలవెన్సును ఇవ్వడం లేదు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం వినియోగించే ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌ను గాకుండా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగించింది. తద్వారా వేసవిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కూలీలకు అలవెన్సులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూలీలకు ఒక రోజుకు గరిష్టంగా రూ. 247 కూలీ ఇస్తుంది. పనిచేసిన కూలీలు ఆ రోజు పొందే కూలీలో ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్, మే మాసాల్లో 30 శాతం, జూన్‌లో 20 శాతం అదనపు భత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. దేశమంతటా ఉపాధి హామీ పనులకు ఒకే సాఫ్ట్‌వేర్‌ను వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు గత ఏడాది నుండి ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సులు ఇవ్వడం లేదు. దీంతో ఉపాధి హామీ పనులకు వచ్చే వారి సంఖ్య తగ్గుతుంది. కనీసం పనిచేసే చోట సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పనిచేసే చోట గుడారాలు, మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని, వంద పనిదినాలు పూర్తి చేసుకున్న వారికి గడ్డపారలు, పారలు, తట్టలు ఉచితంగా అందజేయాలని, వేసవిలో అదనపు కూలీ ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలు కోరుకుంటున్నారు. తీవ్రమైన ఎండకు అల్లాడుతున్న ఉపాధి హామీ కూలీలు పనులు జరిగే ప్రదేశాల్లో కానరాని వసతులు, సేదతీరాలంటే చెట్ల నీడే దిక్కుగా మారింది. పనిచేసే చోట దాహం వేస్తే తాము వెంట తెచ్చుకున్న నీరు లేకపోతే దాహం వేస్తే బోర్లను ఆశ్రయించాల్సి వస్తుంది.

### ఇవ్వకపోవడంతో ఇబ్బందులు...

పనులు ఊపందుకున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో అధికారులు సైతం లక్ష్యాన్ని చేరుకునేందుకు పనులపై ప్రత్యేక దృష్టిసారించారు. కానీ పనులు జరిగే ప్రదేశాల్లో కూలీలకు ప్రభుత్వం కల్పించాల్సిన కనీస సౌకర్యాలేవీ మచ్చుకైనా కనిపించడం లేదు.

### నీడ సౌకర్యం కల్పించాలి...

ఎండ తీవ్రత పెరగడంతో తొందరగా అలసిపోతున్నాం. నీడ, ఇతర సౌకర్యాలు కనిపించడం లేదు. గతంలో వేసవి అలవెన్స్ ఇచ్చేవారు. నీళ్లకు, పనిముట్లు బాగు చేయించుకునేందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే చెల్లించాలి. నీడ సౌకర్యం కల్పించాలి.

# బాలల సంరక్షణ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీకారం చుట్టింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమిటీలు కొలువు దీరనున్నాయి.

### హక్కులకు రక్షణగా..

ఐక్యరాజ్య సమితి ఒడంబడిక మేరకు 54హక్కులను బాలలకు ప్రత్యేకంగా నిర్దేశించారు. మొదటి నుంచి 42వరకు బాలలకు సంబంధం చినవి. ఆతర్వాత వారి చైతన్యానికి అమలు చేయాల్సిన చర్యలుగా విశ్లేషి చారు. అందులో నాలుగింటిని ప్రధానంగా గుర్తించారు. అవి జీవించడం, రక్షణ పొందడం, భాగస్వామ్యం, అభివృద్ధి చెందే హక్కు. వీటి సంరక్షణకు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. 18ఏళ్లలోపు వారు ఎలాంటి పనులు చేయకూడదన్న నిబంధన అమలు చేస్తున్నారు.

### రెండు నెలలకోసారి సమీక్ష..

జిల్లాల్లో ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తూ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కమిటీలో 10నుంచి 12 మంది వరకు ఉంటారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం గ్రామ, మండల స్థాయిలో, పురపాలికల్లో వార్డుల వారీగా కమిటీలు ఉంటాయి. తొలిదశలో బాల్య వివాహాలు అధికంగా జరిగిన గ్రామాల్లో సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తారు. వాటితో కలిగే అనర్థాలు..తీసుకునే చర్యల గురించి ప్రజలకు వివరించి చైతన్యపరుస్తారు. మార్చి మొదటి వారం నుంచి కమిటీల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

### చిన్నారుల భవిష్యత్తు కోసం..

చాలా గ్రామాల్లో పిల్లలను తల్లిదండ్రులే ఆదాయ వనరుగా మార్చుకుని పనులకు పంపిస్తున్నారు. దీంతో వారి భవిష్యత్తు, కలలు చిన్నాభిన్నం అవుతున్నాయి. బాల్యవివాహాలతో బాలికలకు ఆరోగ్యరీత్యా సమస్యలు తెచ్చిపెడుతునన ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. వీటికి అడ్డుకట్ట బాలల సంరక్షణ కమిటీతో సాధ్యం కానుందని భావించిన ప్రభుత్వం కమిటీల ఆధ్వర్యంలో బాధ్యతలను వివరిస్తూ సదస్సులు, సమావేశాలు నిర్వహించనుంది.

### కమిటీలో వీరు..

గ్రామ సర్పంచ్ అధ్యక్షతన, మండల స్థాయిలో మండల పరిషత్తు, జిల్లాలో జిల్లా పరిషత్ అధ్యక్షులు ఛైర్మన్‌గా కమిటీలు పనిచేస్తాయి. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ టీచర్, మండల స్థాయిలో సిడిపిఓ, జిల్లా సంక్షేమ అధికారి కన్వీనర్లుగా ఉంటారు. గ్రామస్థాయిలో పంచాయితీ కార్య దర్శి, మండల స్థాయిలో ఎంపిడిఓ, జిల్లా స్థాయిలో పాలనాధికారి కార్య దర్శులుగా వ్యవహరిస్తారు. విద్య, వైద్యం, పోలీసు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మహిళా సమాఖ్య, న్యాయశాఖ, రెవిన్యూ, పాఠశాలల కమి టీలు, యువజన సంఘాలు, బాలల సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. మున్సిపాలిటీల్లో వార్డు స్థాయిలో కౌన్సిలర్ అధ్యక్షుడిగా ఉంటారు.

# మతోన్మాద,కార్పొరేట్ విధానాలను ప్రజలకు వివరించాలి

అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు తెలియజేసి చైతన్య పరిచాదుకు సిపిఐఎం చేపట్టిన జన చైతన్య యాత్ర సోమవారం 11వ రోజు నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణానికి చేరుకుంది. ఈ యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. ఊహించని రీతిలో ప్రజలు జన చైతన్య యాత్రలో పాల్గొని నాయకులకు స్వాగతం పలికారు. నకిరేకల్ పట్టణంలోని తాటికల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి శివారు నుండి యాత్ర బృందం నాయకులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు లక్ష్మి, కందాల ప్రమీల, బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేసుకుంటూ మోటార్ సైకిల్ ర్యాలీ మధ్యన ప్రదర్శన సాగింది. తాటికల్ రోడ్డు నుండి హై స్కూల్ మీదుగా పట్టణ మెయిన్ సెంటర్ వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం నాయకులు బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి సిపిఐ ఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నకిరేకల్‌లో జరిగిన జనచైతన్య యాత్రకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈసభలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి,రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి, తుమ్మల వీరారెడ్డి,నారి ఐలయ్య, మల్లు లక్ష్మి,మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, నాయకులు మారయ్య, చిన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా తదితరులు పాల్గొన్నారు. బిజెపి పాలనలో కానరాని ప్రజాస్వామ్యం సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి దేశంలో బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యం కానరావడం లేదని సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నకిరేకల్‌కు చేరుకున్న జనచైతన్య యాత్ర బహిరంగసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆదాని అక్రమాలపై విచారణ జరపాలని 50 మంది విపక్ష ఎంపీలు ఆందోళన చేసే వారిని అరెస్టు చేయడం, లిక్కర్ పేరిట సిసోడియా, కవితపై కేసులు పెట్టి వేధించడం నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. బిజెపి మళ్లీ గెలిస్తే అదాని, అంబానీ, కార్పొరేట్ శక్తులు తప్ప ప్రభుత్వం రంగ సంస్థలు ఉండవన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి కుటుంబంలో వామపక్ష భావాలు ఉన్నాయని తెలిపారు. సిపిఐ ఎం, వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలిసి బిజెపి యత్నాలను తిప్పి కొడతామన్నారు దేశంలో ఒకే టాక్స్, ఒకే యాక్ట్ ఉండాలంటున్న కేంద్రం మరి ఒకే కులం ఉండాలని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు.పేదల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులే ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్‌కు చేరుకున్న జన చైతన్యయాత్రకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఎండగట్టేందుకు పేద ప్రజల పక్షపాతిగా కమ్యూనిస్టు పార్టీ ఉందన్నారు. ఏనాడు అధికారం కావాలని కోరుకోని పార్టీ కమ్యూనిస్టులేనన్నారు బిజెపి పెత్తందారుల కొమ్ముకాస్తూ ప్రజా సమస్యలను ప్రస్తావించే ప్రతిపక్ష పార్టీలపై కక్షగట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్పొరేటర్లకు ధారా దత్తం చేస్తుందన్నారు. దేశ సంపదను అంబానీ, ఆదానీలకు దొచిపెడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి పై సమిష్టిగా పోరాడేందుకు ప్రజలు కలిసి రావాలన్నారు. కమ్యూనిస్టుల ఆలోచన విధానాలు రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కార్మికులు సంక్షేమం వైపే ఉంటాయన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిలబడి పోరాడే పార్టీలకు అండగా ఉండి వారి పోరాటాలలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు.

# కనిపించని ఏకగ్రీవ నజరానా

2019 జనవరి నెలలో ఎన్నికలు నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామాలకు రూ.10లక్షలతో పాటు ఎమ్మెల్యేగా గ్రాంటు కింద మరో రూ.15లక్షలు నదరు గ్రామాలకు అందనున్నట్లు ప్రకటనలు వెలువడడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 237 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఇందుకుగాను ప్రభుత్వం నుండి సుమారుగా రూ.59.25 కోట్లు గ్రామ పంచాయతీలకు విడుదల కావాల్సి ఉంది. ఏండ్లు గడిచిపోతున్నా ఏకగ్రీవ నజరాణాలకు అతిగతిలేకుండా పోవడంతో సదరు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రభుత్వం నుండి నిధుల రాక కోసం నిరీక్షణలు చేయక తప్పడంలేదు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను ఏకగ్రీవంగా జరుపుకుంటే ప్రభుత్వం నుండి ఏకగ్రీవ నజరాణ సుమారు రూ.25లక్షలు వస్తే తమ గ్రామాల్లో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపడతామని, కళలు కన్న ప్రజాప్రతినిధుల ఆశలు కళలుగానే మిగిలిపోతున్నాయి. సూర్యాపేట జిల్లాలో మొత్తం 475 పంచాయతీలకు తొలి విడత జరిగిన ఎన్నికల్లో 12 పంచాయతీలకు ఏకగ్రీవ నజరానానిధులు రావాల్సి ఉంది. అదేవిధంగా నల్గొండ జిల్లాలో 837 పంచాయతీలకు 120 గ్రామపంచాయతీలు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. అలాగే0 యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలో గాను సుమారుగా 63 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వ నజరానా కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మందిరంలో ఏప్రిల్ మాసంలో 3/4/2023 ఉదయం 9:30 నుండి 13/4/2023 మధ్యాహ్నం 12: 30 వరకు జరిగే పది పరీక్షల నిర్వహణ, మౌలిక వసతుల ఏర్పాట్లపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్‌కేశవ్, యస్. మోహన్‌రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరపాలని వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాలలో నిరంతరం విద్యుత్, త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ అశోక్, డియస్‌పీ రవి, విద్యుత్ శాఖ, వైద్య, పోస్టల్, ఆర్‌టీసీ ట్రెజరీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలదాడిలో మేక పిల్లలు మృతి

మాడ్గులపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

వీధికుక్కల దాడిలో 10మేక పిల్లలు మృతిచెందిన ఘటన మాడ్గులపల్లి మండలంలోని కల్వలపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వలపాలెం గ్రామానికి చెందిన గడ్డమీది సైదులు మేకలను కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇంటిదగ్గరనే కట్టేసిన 10మేక పిల్లలను కట్టేసి మేకల మందను చేసులో మేపడానికి తీసుకెళ్లాడు. వీధికుక్కలుమేకలమందపై దాడి చేయగా కుక్కలదాడిలో 10మేకపిల్లలు మృతి చెందినట్లు బాధితుడు గడ్డమీది సైదులు వాపోయాడు. మృతిచెందిన మేక పిల్లల విలువ దాదాపు రూ.50వేల ఉంటుందని బాధితుడు ఆవేదన చెందాడు. మేకలనే జీవనాధారంగా నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నా తనకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చెరుకు, కోమటిరెడ్డిల మధ్య వర్గపోరు

(మొదటి పేజీ తరువాయి..)

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షల్లో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్ మరికొంత మంది నాయకులు జిల్లా కేంద్రంలో దీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ దీక్షా ప్రాంగణానికి చేరుకోవడంతో భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు దీక్ష నుండి వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య పరస్పరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి, చెరుకు సుధాకర్‌కు మద్దతుగా నినాదాలతో హోరెత్తించారు. దీక్ష పట్టుమని గంట కూడా నిర్వహించకుండానే ముగిసింది. పార్టీ నాయకుల మధ్య వర్గ విభేధాలు మరోసారి బయటపడడంతో దీక్షకు వచ్చిన కార్యకర్తలు నిరాశగా వెనుదిరిగారు.

# ఎరుపెక్కిన నార్కట్‌పల్లి పట్టణ కేంద్రం

నార్కట్‌పల్లి, మార్చి 27 ప్రభాతవార్త

దేశప్రజల రక్షణకొరకు , బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సిపిఐఎం చేపట్టిన జనచైతన్య యాత్రతో సోమవారం నార్కట్‌పల్లి పట్టణం ఎరుపెక్కిపోయింది.సోమవారం జనచైతన్య యాత్ర నార్కట్‌పల్లికి చేరుకున్న జనచైతన్యయాత్రకి సిపిఐ ఎం నాయకులు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వరభద్రం , సుదర్శన్, చెరుపల్లి సీతారాములు బృందానికి మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.మండల పరిధిలోని ఎపి.లింగోటం గ్రామ శివారు నుండి 500 ద్విచక్ర వాహనాలతో ఎర్రజెండాలతో ఘనంగా స్వాగతం పలికారు, దీంతో రహదారిమొత్తం ఎరుపెక్కిపోయింది.కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్, ఆర్డం శ్రీనివాస్, ఐలయ్య, దండు రవి, శంకర్, భిక్షం, పులిపెల్లి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# బిఆర్ఎస్ ఏర్పాటుతో మోడీ సర్కార్‌కు వణుకు : విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి

**తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్**

**బిజెపి పాలిత రాష్ట్రాల్లో బిజెపికి**

**తిరుగుబాటు భయం**

**రాష్ట్రంలో అభివృద్ధికి మూలం గులాబి పార్టీ**



*బీబీనగర్, మార్చి 27 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధిని దేశ వ్యాప్తంగా ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చడంతో కేంద్రంలో ఉన్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వానికి వణుకు మొదలైందని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంర్తఇ గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో మండల స్థాయి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిధిగా మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ప్రతిపక్షాలకు గులాబి పార్టీ అంటేనే గుండెల ఆగరాలని ఆ దిశగా కార్యకర్తలు వాటిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధితో పాటు పార్టీ అభివృద్ధిపై అన్ని స్థాయిల్లో దృష్టి సారించాలన్నారు. ప్రతి అభివృద్ధి పథకల్లంఓ గులాబి జెండా దాగి ఉందన్నారు. మోడీ అతని గ్యాంగుకు బిఆర్ఎస్ పార్టీ భయం పట్టుకుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బిజెపి పార్టీకి తిరుగుబాటు భయం పట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ పని అయ్యిపోయిందన్నారు. అనుకున్న సమయంలో బిజెపికి బిఆర్ఎస్ ఆవిరా ్భవం మింగుడు పడటం లేదన్నారు. అందుకే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కవితపై కేసులు బనాయింపు, కేటిఆర్‌పై విమర్శలు ముఖ్యమంత్రి కేసిఆర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే కుట్రలకు బిజెపి కుట్ర పండుతుదంన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృది సంక్షేమ పథకాలతో గుజరాత్ రాష్ట్రంతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాల్లో తిరుగుబాటు భయంతో బిజెపి నేతలు వణికిపోతున్నారన్నారు. ఉచిత విద్యుత్‌తో సహా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా తెలంగాణకు తరలివచ్చిన రైతుల రైతు సంఘాల ప్రతినిధుల ఒత్తిడి మేరకే బిఆర్ఎస్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యుత్‌ను వినియోగిస్తున్న వినియోగదారులపై 20 శాతం అదనంగా చార్జీంగ్ పెంచాలంటూ మోడీ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపారన్నారు. ఇప్పటికే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వినియోగదారుల నుంచి రూ.12000 కోట్ల వసూళ్ల చేయాలంటూ ఈఆర్‌సి సిఫార్సు చేసిందని, ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందంటూ రాష్ట్ర సిఎం కేసిఆర్ స్పష్టం చేయగా, తాజాగా కేంద్రం పంపిన తాకీదులు సామాన్యుడిపై పెనుభారం మోపేలా ఉందన్నారు. రూ. 12000 కోట్ల ట్రూ ఆఫ్ చార్జీలను భరించడానికి నిర్ణయించిన సిఎం కేసిఆర్ సామాన్యుడికి భారంగా మారనున్న కేంద్రం తాఖీదులను ఎందుకు పట్టించుకుంటుందంటూ ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంలను నిలువరించే కేట్రలో ఇవన్నీ బాగలన్నారు. అటువంటి కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని విరించాలన్నారు. ఇంతటి అభివృద్ధికి గులాబి పార్టీయే మూలమన్నారు. సుత్రీకరణను విస్మరించరాదన్నారు. గులాబీ పార్టీయే లేకుంటే వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ వచ్చి ఉండేదా, వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం అమల్లోకి వచ్చేదా.. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్‌ల పేరుతో ఇంతటి పారదర్శకంగా ఆడ పిల్లల పెండ్లీలకు ఆర్థిక సహాయం అందేనా, వేసవిలో కుళాయిల వద్ద ఎటువంటి గలాట లేకుండా మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీరు అందేదా, చెరువుల్లో ఉట్టి పడుతున్న జలకళకు ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకున్న మిషన్ కాకతీయ పథకం అవునా కాదా అన్నది ప్రజల్లో చర్చ జరగాలన్నారు. 2014కు ముందు ఇవన్నీ ఉండేవా లేదా అన్న రచ్చ తెరమీదకు వచ్చినప్పుడు గులాబి జెండా, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రాధాన్యత జన బాహుళ్యంతోకి వేదుతుందన్నారు. ఆ తరహాలో పార్టీ పటిష్టానికై గ్రామ సభలతో సరి సమానంగా పార్టీ సమావేశాలు నిర్వహించగలిగినప్పుడు మాత్రమే ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి వెలుతుందన్నారు. అందుకే ఆత్మీయ సదస్సులు ఏర్పాటు అని ఈ సదస్సు అందించిన సందేశము ప్రజల్లోకి చేరేలా గులాబీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి గ్రామాల్లో జరిగిన, జరుతున్న అభివృద్ధితో పాటు గ్రామాల్లో పార్టీ బలోపేతంపై ఆయా రగామాల సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామశాఖ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్ సహకారంతో నియోజవకర్గం అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. పట్టుదలతో పని చేస్తే తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా ఆత్మీయ సమ్మేళనం జిల్లా ఇంచార్జ ఎమె ్మల్సీ యాదవరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, స్థానిక ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌జెడ్డి, గోళి పింగల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, నారగోని మహేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మార్కెట్ మాజీ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, చీర ఐలయ్య, గాదె నరేందర్‌రెడ్డి, చెంగల్ వెంకట కిషన్‌రావు, ఆకుల ప్రభాకర్, మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ఎండి.అక్బర్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కచ్చీరు స్థలాన్ని పరిరక్షించాలి : సిపిఎం

*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో అనేక సం.రాల నుంచి గ్రామ సభలను, పండుగలను నిర్వహించే విధంగా చిన్నకొండూరు రోడ్డులో స్థానిక 11వ వార్డులో ఉన్న కచ్చీరు(రచ్చబండ స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆద్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కచ్చీరు స్థలంలో నాటి నుంచి నేటి వరకు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేవారని, నేడు అలాంటి స్థలంలో ప్లాట్లుగా చేసి విక్రయించేలా కుట్ర పన్నుతున్నారన్నారు. సిపిఎం ఆద్వర్యంలో చేపట్టిన నిరసనకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సంఘీభావం తెలిపారు. మున్సిపల్ సిపిఎం కార్యదర్శి బండారు నర్సింహ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు దండ అరుణ్‌కుమార్, బత్తుల లక్ష్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతకింది పాండు, బత్తుల దాసు, పాశం రామరాజు, టి.మల్లేశం, దేప రాజు, గుర్రం నర్సింహ, ఆకుల ధర్మయ్య, శ్రీనివాస్, ఈదయ్య, బొడ్డు రాజు, నెల్లికంటి నర్సింహ, గునమోని రాములు, ఉప్పాగుల రమేష్, స్వామి, రామచంద్రం, లింగాల భిక్షపతి,మొగుదాల రాములు, శంకర్, కృష్ణ, సత్తయ్య, ధర్మారెడ్డి, భిక్షపతి తదితరులున్నారు.


**కచ్చీరు భూమిని పరిరక్షించాలని తహశీల్దార్, ఆర్డిఓలకు వినతి..**

చౌటుప్పల్‌లోని కచ్చీరు భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ భవానీ యూత్ వ్యవస్థాపక అద్యక్షులు ఒరగంటి రాజేందర్‌గౌడ్ ఆద్వర్యంలో సోమవారం తహశీల్దార్, ఆర్డిఓలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వరగంటి మహేందర్, బొబ్బిళ్ల సుభాష్‌కుమార్, ఎండి.వసీం వరగంటి అమరేందర్, మారుపాక శ్రీశైలం, చింతకింది శ్రీనివాస్, ఎరుకల నరేష్ తదితరులున్నారు.



## పుస్తకం మనకు ఆయుదం కావాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*



ఒక మంచి పుస్తకం చదువడంలో ఉన్న ఆనందం, ఆనుభూతి మరెక్కడా లభించదని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం చౌటుప్పలో నవ చేతన సంచార పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం అమ్మలా లాలిస్తుంది.. నాన్నలా ఆదరిస్తుందని, గువురులా బోధిస్తుందని, మి త్రుడిలా మన వెంటే ఉంటుందన్నారు. బాధపడే వారికి పరిష్కారం చూపిస్తుందన్నారు. నిత్య జీవితంలో టీవీ చాన్స్ ఉన్నా పిల్లలకు పుస్తకాల అవసరం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సంచార పుస్తకాలయం ఇంచార్జీ శ్రీనివాస్, రవీందర్, కృష్ణ, రహమాన్, ఉడుతల రామలింగం, రొండి నర్సింహ తదితరులున్నారు.

## కుక్కల దాడిలో మూగ జీవాలు మృతి

*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో ఆదివార ం రాత్రి 12 గంటల సమయంలో మందుల ఐలయ్య, కోళ్ల పాపమ్మలకు చెందిన మూగ జీవాల మందపై కుక్కల దాడి చేయడంతో 35 జీవాలు అక్కడిక్కడే మృతి చెందాయి. చనిపోయిన గొర్రెలను పశువైద్య అదికారి డా॥పృదీ ్వరాజ్ సందర్శించి పరిశీలించారు. నష్టపోయిన పెంపకం దారుడికి ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు గ్రామానికి చెందిన ప్రముఖులు కోరారు.

## దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, మార్చి 27 ప్రభాతవార్త*



చౌటుప్పల్ ప్రాంతంలో దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించేలా ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాల, బిసి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సమకూర్చిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దివీస్ యాజమాన్యం విద్యార్ధులకు సమకూర్చిన ఉచిత మందులు, నోటు పుస్తకాలు, బ్యాగులు, షూజ్, తదిరాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణ, ఉపాద్యాయులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

*కేతేపల్లి, మార్చి 27, ప్రభాతవార్త :*

సోమవారం మధ్యాహ్నం పిల్లలమర్రి జ్యోతి భర్త రమేష్ వయస్సు 43 సంవత్సరాలు కులం పద్మశాలి, వృత్తి ఇండియన్ గ్యాస్ డీలర్, నివాసం కేతేపల్లి అను ఆమె తన ఇంటి నుండి బయలుదేరి స్కూటీపై గ్యాస్ గౌడౌన్‌కి వెళ్తూ కేతేపల్లి గ్రామంలో గల డీపాల్ స్కూల్ సమీపంలోగల యూటర్న్ వద్ద రోడ్ క్రాస్ చేస్తూ వెళ్తున్న క్రమంలో హైద్రాబాద్ వైపు నుండి సూర్యాపేట వైపుకు వెళ్తున్న గోగుదాస్ సూర్యాపేట అను తను నడుపుచున్న టిఎస్23టి4772 నెంబర్ గల ట్రాలి ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మృతురాలి స్కూటికి వెనుక నుండి టక్కరవ్వగా మృతురాలు రొడ్డుపైన పడగ తలకు ఇతర చోట్ల గాయాలు కాగా అక్కడికక్కడే మృత్తి చెందింది. మృతురాలి భర్త పిల్లలమర్రి రమేష్ తండ్రి నర్సయ్య వయస్సు 47 గ్రామ కేతేపల్లి యొక్క దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## దేవాలయంలో ఎమ్మెల్యే కిషోర్ పూజలు



అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:
అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి మెట్టు శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం వారిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



తుంగతుర్తి, మార్చి 27, ప్రభాతవార్త:
విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్‌హెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 63 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పరీక్ష కిట్లను గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ సౌజన్యంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షులు తాటికొండ సీతయ్య, ఎంపీటీసీ చెరుకు సృజన పరమేష్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు, రవికుమార్, గోపగాని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలి



అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:
బీఆర్‌ఎస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం అర్వపల్లిలో నిర్వహించిన జాజిరెడ్డిగూడెం మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయనకు బతుకమ్మలు, కోలాటాలతో, బారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి మెట్టు శ్రీనివాస్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి, ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్, జిల్లా రైతుబంధు అద్యక్షులు ఎస్‌ఏ రజాక్, జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, జీడి బిక్షం, కబడ్డీ అసోసియేషన్ అద్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి పెండింగ్ రుణాలను వెంటనే రికవరీ చెయ్యాలి



పెన్‌పహాడ్, మార్చి 27, ప్రభాతవార్త:
మహిళా పొదుపు సంఘాల్లో పెండింగ్ ఉన్న శ్రీనిది రుణాలను వెంటనే రికవరీ చెయ్యాలని ఏపీఎం అజయ్ నాయక్, శ్రీనిది మేనేజర్ అంజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశాన్ని అధ్యక్షురాలు మంజుల అధ్యక్షతన నిర్వహించగా పాల్గొని మాట్లాడారు. అనంతారం 1,2 పొట్లపహాడ్ 1, మాచారం 2, నారాయణగూడెం గ్రామాల్లోని సంఘ బంధాల్లో గత రెండు సంవత్సరాలుగా కోటి రూపాయలకుపైగా బాకీలు ఉన్నాయని ఆయా గ్రామాల విఓఏలు తక్షణమే ఆ బకాయిలు వసూలు చేయాలని లేని యడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తీర్మాణం చేసినట్లు తెలిపారు. బ్యాంకు, శ్రీనిది రుణాలను అవసరం ఉన్న మహిళలకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యదర్శి నాగమణి, సీసీలు చెన్నయ్య, సైదయ్య, రాజ్యలక్ష్మీ, అన్ని గ్రామల వివోలు, వివోఏ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమతో సర్వ సాధ్యం: అన్నపర్తి జ్ఞానసుందర్



తుంగతుర్తి, మార్చి 27, ప్రభాతవార్త:
విద్యార్థులు క్రమశిక్షణతో శ్రమించి చదివినట్లయితే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని జిల్లా కాంగ్రెస్ నాయకులుబార్ అసోసియేషన్ అద్యక్షులు అనపర్తి జ్ఞానసుందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి మేరీ మదర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల గిరిజన గురుకుల బాలికల పాఠశాలతో పాటు బీసీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులను పంపిణీ చేసి మాట్లాడారు. త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంసిద్దులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్తులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయాలి



తుంగతుర్తి, మార్చి 27, ప్రభాతవార్త:
ఈ నెల మూడున మండల కేంద్రంలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అద్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మండలంలో పార్టీ అభివృద్ధి లో ప్రతి ఒక్కరు బాగస్వాములై కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపగడకు చేర్చాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళానికి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ కార్మిక విభ్రాగం అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు సొసైటీ లక్ష్యం




తుంగతుర్తి, మార్చి 27, ప్రభాతవార్త:
రైతుల శ్రేయస్ కోసమే రైతు సేవా సహకారం సంఘం సొసైటీ పనిచేస్తుందని ఉమ్మడి జిల్ల డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. గడిచిన ఆరు నెలలో సొసైటీ రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచామని తెలిపారు. తమ సొసైటీ అద్దె భవనంలో నడుస్తుందని మునుముందు సొంత స్థలాన్ని సేకరించి భవనం నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెమ్ శ్రీలత, సొసైటీ డైరెక్టర్లతో పాటు సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, మహేస్, ఉమేష్, రైతులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ సంకల్ప దీక్షలో పాల్గొన్న జనగాం

ఆలేరు, మార్చి 27, ప్రభాతవార్త:
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సెక్రటరీయట్ హనర్హత వేటు వేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం యాదాద్రి జిల్లా అద్యక్షులు కుంబం అనిల్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఒక్కరోజు సత్యాగ్రహ సంకల్ప దీక్షలో పాల్గొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై వేటు ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ప్రజల సమస్యలను ప్రస్తావిస్తున్న రాహుల్‌పై అనార్హత వేటు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు నరేంద్ర మోడీకి బుద్ది చెపుతారని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నించే గొంతుకపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాయన్నారు.

## ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే



నూతనకల్, మార్చి 27, ప్రభాతవార్త:
ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతా రాజాంజనేయ స్వామి విగ్రహ ద్వజ స్తంబం ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందింప చేసుకోవాలని ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లెపెల్లి అశోక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, ఉపసర్పంచ్ గణేస్, గ్రామశాఖ అద్యక్షులు కప్పల చంద్రశేఖర్ , నాయకులు కప్పల రాంమూర్తిగౌడ్, అన్నపరెడ్డి జనార్దన్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం -తల్లి బిడ్డలు క్షేమం

అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి నవ్య(22) పుటినొప్పులు రాగ అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. 108లో సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలో పర్సాయపల్లి వద్ద నొప్పులు ఎక్కువ అవ్వడంతో అంబులెన్స్ ఈ ఎంటి అనిత డెలివరీ చేశారు. నవ్య మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. అంబులెన్స్ పైలట్ శంకర్ ఉన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: భగత్

హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:
పేద ప్రజల అభ్యున్నతి.. సంబంధ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ , రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సోమవారం అనుముల మండలం రామడుగు గ్రామంలో నిర్వహించిన అత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలువుతున్నాయని రైతు బంధు,



రైతు భీమా, అసరా ఫించన్లు, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్టు, దళిత బంధు లాంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు రాష్ట్ర సంవత్సరానికి 10వేల కోట్ల రూపాయల ఖర్చు చేస్తుందన్నారు. బీజేపీ మత రాజకీయాలను చేయడంతో పాటు కులాల మధ్య కొట్లాటలు, కులాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ వెనుకబడడానికి జానారెడ్డి కారణమని, ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల్లోకి వచ్చి ప్రజల సాధక బాధకాలు విన్న దాఖలాలు లేవన్నారు.



ఏడాదిన్నరలో 1000 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని మళ్లీ అశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే నోముల భగత్ తెలిపారు. దళితున్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా, గిరిజన బిడ్డను ట్రైకార్ చైర్మన్‌గా నియమించిన ఘణత బీఅర్‌ఎస్ పార్టీదేనన్నారు. అనంతరం అనుముల మండలం అన్నారం, చింతగూడెం గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, టీడీపీ నాయకులు బీఅర్‌ఎస్ చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా మహిళా కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, ఏడుకొండలు, సర్పంచ్‌లు మజ్జిగ వెంకట్‌రాంరెడ్డి, చెదురుబెల్లి రాములు, మాలే ధర్మారెడ్డి, పాశం రవీందర్‌రెడ్డి, గుండెబోయిన వెంకన్న, నారాయణరెడ్డి, చెరుపల్లి ముత్యాలు, దొరేపల్లి వెంకన్న, విజయ్, శ్రీను, నాగరాజు,



శ్రీనివాస్‌గౌడ్, రాంబాబు, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, ఉర్లగొండ వెంకటయ్య, కొండా రమేష్, కటికటం శ్రీనివాస్‌రెడ్డి, కాట్నం నాగరాజు, బర్పటి శ్రీను, జానకిరాములు, రామలింగయ్య, వెంకటేశ్వర్లు, గోపాల్‌రెడ్డి, యాదగిరిగౌడ్, ఎల్లయ్య, తిరుమల్, నర్సిరెడ్డి, నరేందర్, నర్సిరెడ్డి, కరీం, మదార్, సైదాచారి, శేఖర్, మారయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాలను వినియోగించుకోవాలి



హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:
స్థానికంగా దొరికే పోషకాలను వినియోగించుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, సీడీపీవో గంధం పద్మావతిలు తెలిపారు. ఐసీడీఎస్ ప్రాఎక్టు అనుముల పరిధి హాలియాలోని కెజీబీవీ పాఠశాలలో పోఎషణ పక్వాడా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికంగా దొరకిపే జొన్నలు, రాగులు, సజ్జలు, నువ్వులు, చిరుధాన్యాలు గురించి, అవి తీసుకోవడం వల్ల ఫైబర్ ఐరన్ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి రక్తహీనతకు గురికాకుండా ఉంటారని తెలియజేశారు. చిరుధన్యాలు, పండ్లు, కూరగాయాలు, అకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, దీని వల్ల ఎలాంటి అనారోగ్యగనికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ పెట్టుకొని అకుకూరలు, కూరగాయలు, ఔషద మొక్కలు పెరటితోటలో పెంచుకోవాలని మందు లేకుండా పండించుకొని తినడం వల్ల అరోగ్యంగా ఉంటారని, అలాగే పరిశ/భ్రమైన తాగునీరు, హ్యాండ్ వాస్ గురించి తల్లులకు తెలియజేశారు. అనంతరం తల్లులు, పిల్లలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, సూపర్‌వైజర్ రమాదేవి, వెంకాయమ్మ, ఏడబ్ల్యూటీఎస్ వజ్రమ్మ, పుష్ప, అండాలు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్యాలయ విద్యార్థుల ప్రతిభ



హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:
ప్రతిష్టాత్మకమైన యూనిఫైడ్ కౌన్సిల్ ఒలంపియాడ్ టెస్ట్‌లో శ్రీ విద్యాలయ పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.శ్రీవిద్య 7వ తరగతి, పి.మానితేజ 6వ తరగతి, ఎన్.సుప్రతేజ్ 4వ తరగతి, కీర్తన 3వ తరగతిలు డిసెంబర్ 2022లో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిబ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రత్నకుమారి, మమేందర్, పారిజాత , శ్రీనివాస్‌లు అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ఐఐటీ, మెడికల్ పౌండేషన్ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు పంట నిల్వపై రుణ మంజూరు



హాలియా, ప్రభాతవార్త, మార్చి 27:
రైతులకు గిట్టుబాటు ధర వచ్చేంత వరకు తాము పండించిన ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లైతే వారికి స్వల్పకాలిక రుణాలు మంజూరు చేస్తామని హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హాలియా మార్కెట్ యార్డులో పంట నిల్వ చేసిన రైతులకు 15 లక్షల రూపాయల చెక్కులను రుణం కింద అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో స్వల్పకాలిక రుణం కింద కోటి రూపాయలు మంజూరయ్యాయని రైతలు తమ ధాన్యాన్ని నిల్వ చేసుకొని మూడు నెలల పాటు ఎలాంటి వడ్డీ లేకుండా రుణం పొందవచ్చని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అడెపు లింగయ్య, పాలక వర్గా సభ్యులు ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, పొదిల శ్రీనివాసన, సురభి రాంబాబు, మార్కెట్ కార్యదర్శులు, సూపర్‌వైజర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



వేముపల్లి, మార్చి 27 ప్రభాతవార్త
పోషకాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇటిక్యాల2 అంగన్వాడీ కేంద్రం టీచర్ నక్క సుభద్ర అన్నారు. సోమవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని ఇటిక్యాల2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, పప్పుధాన్యాలు, వేరేశనగలు, నువ్వులు తదితర వాటిని ఆహారంలో తీసుకొని రోగాల నుంచి కాపాడుకోవాలని ఆమె అన్నారు. జంక్ ఫుడ్స్ పిజ్జా, బర్గర్, నూడిల్స్‌కి దూరంగా ఉండాలని, మాంసాహారం తగ్గించి మంచి పోషక విలువలు గల చిరుధాన్యాలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని ఆమె కోరారు. మహిళలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది ఈసం విమలపద్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది

నూతనకల్, మార్చి 27, ప్రభాతవార్త:



కంటి వెలుగుతో పేదల జీవితాలలో వెలుగు నింపుతుందని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద నేమిలా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రామాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ మరాటి రామస్వామి, ఎంపీటీసీ సుర్కంటి జానమ్మ, ఉపసర్పంచ్ మధు, ఎంపీడీఓ ఇందిరా మండల వైద్యాదికారి కీసర ఆశ్రితరెడ్డి, కరుణాసాగర్, బిందు తారమ్మ, లక్ష్మమ్మ, ఉమారాణి, కార్యదర్శి వినోద, బీఆర్ఎస్ నాయకులు యాస ఎల్లారెడ్డి, సోమిరెడ్డి, శ్రీను, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మునగాల, మార్చి 27 ప్రభాతవార్త
మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో నేడు జరిగే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం తాడ్వాయి గ్రామంలో సభ ప్రాంగణాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా ఇంచార్జి మెట్టు శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లొడంగి సంజీవ్, ఉపసర్పంచ్ దేశగాని నాగమ్మ యాదగిరి, సింగిల్‌విండో డైరెక్టర్ గట్టు ఉపేందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిర్ర సైదులు, కార్యదర్శి కోలా ఆంజనేయులు, యూత్ కమిటీ అధ్యక్షుడు కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ

మునగాల, మార్చి 27 ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన నల్లపాటి పాండురంగారావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందజేసిన పరీక్ష మెటీరియల్‌ను ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ అందజేశారు. విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత ్వం అమలు చేసు ్తన్న సంక్షేమ పథకాలతో పాటు దాతలు కూడా తమ యొక్క సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. సహాయం అందజేస్తున్న వారిని స్పూర్తిగా తీసుకుని మరికొంత మంది ముందుకు రావాలన్నారు. దాత గ్రంధాలయ చైర్మన్ నల్లపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విధంగా మూడు సంవత్సరాలు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేస్తానని తెలిపారు. కెజిబివి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బరాఖత్‌గూడెం, కలకోవ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లోని 180 మంది విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అంజదేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠ, పివిడి ప్రసాద్, ఓరుగంటి రవి, చిల్లంచర్ల నాగరాజు, నల్లపాటి శ్వేత, నల్లపాటి విజయకుమారి, శెట్టి గిరి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెరుగైన ర్యాంకు దిశగా కృషి

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)



గత ఏడాది కాలంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంలో చేపడుతున్న విప్లవాత్మకమైన నిర్ణయాలతో ముందుకు సాగుతూ విద్యార్థులకు మంచి అవకాశాలు కలిగేలా సంస్థలతో చేసుకున్న ఒప్పందాల గురించి న్యాక్ బృందానికి వివరించి గతం కన్నా మెరుగైన ర్యాంకు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా సమిష్టిగా కృషి చేయాలని ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం ఐక్యుఏసి ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన జరిగిన న్యాక్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి మరియు అకాడమిక్ అంశాలపై సమీక్ష నిర్వహించి న్యాక్ బృందంకు నివేదించాలని అన్నారు.గత ఏడాది కాలంగా ఐక్యుఏసీ డైరెక్టర్ డా॥శ్రీదేవి , డా॥లక్ష్మీప్రభలు నిర్విరామంగా కృషి చేసి రూపొందించిన నివేదికలను వివరించారు.రెండవ విడత న్యాక్ బృందం పర్యటించనున్న దృష్ట్యా విశ్వవిద్యాలయం గత సెప్టెంబర్‌లో సమర్పించిన స్వీయ మూల్యాంకన నివేదికలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ,తుమ్మ కృష్ణారావు, ఆచార్య బృందం అల్వాల రవి, డా॥కే.అంజిరెడ్డి, అన్నపూర్ణ,రేఖ,అరుణప్రియ, మిరియాల రమేష్,డా॥ప్రేమ్ సాగర్,డా॥మద్దిలేటి,జి.ఉపేందర్ రెడ్డి,డా॥మారం వెంకట రమణారెడ్డి, మారం గోనా రెడ్డి,శైలజ, జి.మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీయడానికి గోల్డ్‌మెడల్స్ ప్రోత్సాహకరం

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)



విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి గోల్డ్ మెడల్స్ మరియు బహుమతులు ప్రోత్సాహకరంగా ఉంటాయని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.సోమవారం నల్లగొండ డాన్‌బాస్కో అకాడమీ వ్యవస్థాపకులు స్వ॥గోపు ఆనంద రెడ్డి జ్ఞాపకార్థం సేలియన్స్ ఆఫ్ డాన్‌బాస్కో సొసైటీ సంస్థ ప్రతినిధులు ఏలియా, వెంకన్నలు నాలుగు గోల్డ్ మెడల్స్ మరియు పది లక్షల రూపాయల చెక్కును ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఎంఏ ఇంగ్లిష్,ఎకనామిక్స్, సోషల్ వర్క్, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ సబ్జెక్టులలో ఈ మెడల్స్‌ను అందజేస్తామని, అదే విధంగా విశ్వవిద్యాలయం అభివృద్ధికి డాన్‌బాస్కో సంస్థ వారి సహకారానికి , కరెస్పాండెంట్ బాలశౌరిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓఎస్‌డి అల్వాలరవి, డా॥కే.అరుణప్రియ, డా॥కొప్పుల అంజిరెడ్డి, డా॥దోమల రమేష్, డా॥చింత శ్యాంసుందర్,డా॥నవీన్ కుమార్, డా॥ వై.ప్రశాంతి,డాన్‌బాస్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహార ఆవశ్యకతపై వ్యాస రచన పోటీలు

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)



అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని అక్కెనపల్లి హైస్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యతను వివరించి ఆ అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయులు , ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజలి, సరిత, టీచర్లు ప్రభావతి, అనిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## హుండీల ఆదాయం 34.85లక్షలు

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంల భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను సోమవారం స్వామి వారి మహామండపంలో, అమ్మవారి సన్నిధిలో లెక్కించారు.మొత్తం 41 రోజులకు గాను అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.4,53,780/-, గట్టుపైన స్వామి వారిః హుండీ ఆదాయం రూ.30,30,570/-, అన్నదాన హుండీల ఆదాయం రూ.36,298/-లు వచ్చినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే.మహేంద్రకుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మీ, ఆలయ పర్యవేక్షకులు జి.తిరుపతిరెడ్డి,నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు , ఏపీజీవీబి నార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది , దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు కోళ్ళ ఫారమ్‌లు ధ్వంసం

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)

మండలంలోని బాజకుంట గ్రామంలో ఆదివారం వీచిన ఈదురు గాలులతో భారీగా కురిసిన అకాల వర్షాలకు దళి బంధు పథకం కింద నిర్మాణంలో ఉన్న కోళ్ళ ఫారాలు చెదిరిపోవడంతో లబ్ధిదారులు తవంగా నష్టపోయారని, వారికి వెంటనే భీమాను అమలు చేయాల్సిన అవసరం ఉందని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో కోరారు.

## భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమము

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)



మండలంలోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి సన్నిధిలో సుదర్శన హోమము ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దూవస్థాన చైర్మన్ దంపతులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరీ దేవి, మేనేజర్ అంబటి నాగిరెడ్డి,హోమంలో పాల్గొన్న దంపతులు దేవేందర్ గౌడ్ సుజాత,ఆనందం వసుధ, ఉపలేశ్వర్ గీత,గోవర్ధన్ ఈశ్వరి బాయి,గణేష్ సంతోషి, శ్రీనివాస్ అనిత, రవి బాబు శ్రీదేవి, సుఖేందర్ రెడ్డి సింధు, చక్రధర్ రాధిక, స్వామి అండాలు, దశరథ కుమార్ జోష్న, ఆలయ అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పైలేరియా నైట్ బ్లడ్ టెస్టులు

చింతపల్లి,27మార్చి,(ప్రభాతవార్త):?



టిఏఎస్ ప్రోగ్రాంలో భాగంగా చింతపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వర్కలా గ్రామంలో వైద్య సిబ్బంది పైలేరియా నైట్ బ్లడ్ టెస్ట్‌లను నిర్వహించారు.గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి రక్త నమూనా సేకరించి, బోదకాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యాధి నిర్ధారణకు ఉన్న అవకాశాలు కేవలం రక్త పరీక్ష, వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడం మాత్రమే అని అన్నారు. వ్యాధి లక్షణాలు , వ్యాప్తికి గల కారణాలపై ప్రజలకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయమూరు రవి , పిహెచ్‌సి సూపర్వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్లు యాదయ్య ,జనార్దన్, ఏఎన్ఎంలు జయ, సుచరిత, సరస్వతి, ఆశావర్కర్లు, పి.జ్యోతి, అస్మా, సిహెచ్ జ్యోతి, యాదమ్మ, పద్మ, సుప్పలత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, మార్చి 27 (ప్రభాతవార్త)

చింతచెట్టు దులపడానికి వెళ్ళి గాయాలపాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన సామ యాదగిరి రెడ్డి (62), భార్య మనోహరమ్మతో కలిసి ఆదివారం చెర్వుగట్టు శివారులో చింతచెట్టు దులపడానికి వెళ్ళగా యాదగిరి రెడ్డి ప్రమాదవశాత్తు చెట్టుపైనుండి కింద పడి తీవ్రగాయాలపాలయ్యి స్పృహ కోల్పోయాడు.చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు, మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాదు యశోద ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చిట్యాలకు చేరిన జన చైతన్య యాత్ర

చిట్యాల రూరల్, మార్చి 27 (ప్రభాతవార్త)



దేశంలో కొనసాగుతున్న మతోన్మాద రాజకీయాలకు గుణపాఠం చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంపై తలపెట్టిన జన చైతన్య యాత్ర సోమవారం సాయంత్రం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా యాత్ర బృందం సభ్యులకు పూలమాలలు వేసి సీపీఎం శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిట్యాల వరకు ద్విచక్రవాహన ర్యాలీ చేపటా ఓటరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లధనాన్ని వెలికితీసి ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తానని చెప్పిన ప్రధాని మాట తప్పారన్నారు. తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు కమ్యూనిస్టులంతా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, నారి ఐలయ్య, జిట్ట నగేష్, కత్తుల లింగస్వామి, మల్లం మహేష్, అవిశెట్టి శంకరయ్య, పాలడుగు నాగార్జున, జిట్ట సరోజ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం జిల్లా సెక్రటరీగా బాలరాజు

చింతపల్లి,27మార్చి,(ప్రభాతవార్త):?



నల్లగొండ జిల్లా సమాచార హక్కు చట్టం సెక్రటరీగా చింతపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన గ్యార బాలరాజును నియమించినట్లు తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఏర్పుల శ్రీనివాస్, నల్లగొండ ఇంచార్జ్ సత్యనారాయణలు తెలిపారు. సమాచార హక్కు చట్టం చాలా విలువైనదని, దానిని ప్రతి ఒక్కరూ వజ్రాయుధంగా వాడుకోవాలని బాలరాజు అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కమిటి సభ్యులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం

దేవరకొండ,27మార్చి,(ప్రభాతవార్త):

దేవరకొండ మండలం మడమడ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవానికి సోమవారం దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, అవిరినేని గోపాల్‌రావు, స్థానిక సర్పంచ్ కావాటి ఆంజనేయులు, సర్పంచులు, వాడిత్య డిప్ప నాయక్ , ఇస్లావత్ లక్ష్మణ్,మాచర్ల అంజయ్య, లక్ష్మయ్య, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చెరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 15 ఫైనాన్స్ నిధులు 1,56 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీశ్వర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజలకోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పీసీ ఈఓ కృష్ణారెడ్డి, భువనగిరి జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర, చౌటుప్పల్ ఇంచార్జ్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి కే.మల్లికార్జున్‌రావు, డిప్యూటి డిఎంహెచ్ఓ యశోధ, కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సుమాన్ కల్యాణ్, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోధ, పల్లేర్ల భాగ్యమ్మ రాజు, ఉపసర్పంచ్ మైస్లా మచ్చగిరి, మచ్చగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ శీతాకాల శిబిరం ప్రారంభం

వలిగొండ ప్రభాతవార్త:



ప్రగతి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ శీతాకాల శిబిరం కేర్చిపల్లి గ్రామం వలగొండ మండలంలో ప్రారంభించారు. ఈ శిబిరం ఏడు రోజులపాటు అనగా మార్చి 27 నుండి ఏప్రిల్ 2 వరకు వివిధ కార్యక్రమాలను రోజువారీగా నిర్వహించడం జరుగుతుంది. అందులో మొదటి రోజులో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రారంభ సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ పబ్బు వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ మంజుల నాగరాజు పాల్గొని ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాన్ని గ్రామంలో నిర్వహించడాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఈ ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఎంపీటీసీ ఉపసర్పంచ్, అలాగే వార్డు మెంబర్స్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ జి.ధనుంజయ, యాజమాన్య సభ్యులు శ్రీశైలం, వెంకటేశం, ప్రణయ్‌కుమార్, అధ్యాపక బృందం గోపి, దయాకర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలంటూ చల్లూరు రైతుల వినతి

రాజాపేట ప్రభాతవార్త:

యాదాద్రి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో చల్లూరు ప్రజాసేవా సమితి రైతుల పక్షాన, గ్రామరైతులు గంధమల్ల ప్రాజెక్ట కుడి కాలువ కెనాల్ ఆయకట్టు కింద చల్లూరి గ్రామ రైతులు భూసేకరణ చట్టం కింద భూమిని ప్రాజెక్టుకు స్వచ్చందంగా రైతులు ఇవ్వగా భూమికి ఇంతవరకు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వలేదని, ధరణి పోర్టల్ నందు భూమి రికార్డు తొలగించి వేసిరాని, భూమికి రైతుబంధు కూడా పొందలేక రైతులు తీవ్ర ఆగ్రహంతో, భూమిని తమ అవసరాలకు అమ్ముకుందామన్న అమ్మడానికి వీలు లేకుండా చేసారని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత ఆరు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేక ప్రజాసేవ సమితి ప్రధాన కార్యదర్శి పోతురాజు శేఖర్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి దరఖాస్తు ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై స్పందించి ఎడల కలెక్టర్‌రేట్ ఎదురుగా ధర్నా పెద్ద ఎత్తున చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు మిసబాల మల్లయ్య, కీర్తి నాగేష్, నంగునూరు లక్ష్మీనారాయణ, గుమ్ముల ప్రభాకర్, బింగి ప్రభాకర్, బింగి ఐలయ్య, పెండెం ప్రభాకర్ పాల్గొన్నారు.

# రాజాపేటలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని క్లస్టర్ గ్రామాల నుండి పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల సమన్వయ కర్త గొల్లపల్లి రామ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం రఘునాథపురం గ్రామంలో ఏర్పాట్ల పరిశీలన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంతో క్యాడర్లో నూతన ఉత్తేజం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రఘునాథపురం బిఆర్ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మండలం కోసం 230వ రోజు చేపట్టిన దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతు సోమవారం 230వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. కాల్వపల్లి నివాసులు ఇంజ నరేష్, ఇంజ కృష్ణ, గంధమల్ల వెంకటేశం, చల్లురిచిన్న పోచయ్య, శ్రీశేలం యాదవ్, వడ్లకొండ నారాయణ, శ్యామల భాస్కర్, బల్లనరహరి, కలకుంట్ల కొమురయ్య, గోళికిరణ్, బొమ్మ నరేష్, కటకం నగేష్, కటకం గణేష్, గోట్టిపాముల శ్రీనివాస్, గుర్రం సిద్దిరాములు, లెల్లెపతి పాపిరెడ్డి, బందెల యదగిరి, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సి రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, ఎస్‌కే.హుసేన్, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటు లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జేఏసీ) అఖిల పక్షల నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బాలయ్యకు రూ.17,500, బద్దు తండాకు చెందిన గుగులోతు విమలకు రూ.30వేలు, గుగులోతు కోమటికి రూ.57వేలు, గుగులోతు హనుమంత్‌కు రూ.37వేలు, మాదాపూర్ గ్రామానికి చెందిన ధనావత్ లలితకు రూ.50వేలు, కడీల బాయికి చెందిన పసుల కల్పనకు రూ.20వేలు, సంగ్యతండకు చెందిన రుణావత్ లలితకు రూ.40వేలు, గంధమల్ల గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్‌కు రూ.32,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ సెక్రటరి జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ హరినాయక్, నాయకులు భాస్కర్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని తుర్కపల్లి ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని బద్దుతాండ, ములకలపల్లి గ్రామాలలో దొంగతనాలు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం బద్దూ తండా సర్పంచ్ సురేష్ రూ.లక్ష, ములకలపల్లి గ్రామసర్పంచ్ ఇమ్మడి మల్లప్ప రూ.50వేలు అందజేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, నాయకులు భాస్కర్ నాయక్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ హోటల్‌ను ప్రారంభించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో నూతన గ్రాండ్ హోటల్‌ను సోమవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోరేడ్డి వనజ హనుమంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ బోరెడ్డి రామిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పోతరాజు జాంగిర్, నాయకులు బోరెడ్డ పాపయ్య, ఆకుల దేవయ్య, రొయ్యల మల్లయ్య, ఎండి.జాంగిర్, కోట బిక్షపతి, బండారి యాదగిరి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలు..పార్టీ శ్రేణుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి

## -హ్యాట్రిక్ సాధనలో బిఆర్ఎస్: బండా నరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, మార్చి 27 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పనిచేసేందుకు ఆత్మీయ సమ్మేళనాలతో దిశా నిర్దేశం చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం పరిధిలోని తక్కెళ్లపాడ్‌లోని లక్ష్మీనరసింహా ఫంక్షన్‌హాల్‌లో మండల ఆత్మీయ సమేళనంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రజలకు ఎల్లవేలాల అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారన్నారు. అబ్‌కి బార్-కిసాన్‌కి సర్కార్ నినాదంతో జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ రాజకీయాలను ప్రభావితం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. పార్టీ శ్రేణులు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పనులపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేయాలన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.రామారావు పిలుపు మేరకు ప్రతి గ్రామం, వార్డుల్లో జెండా పండుగను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్ధ, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, నాయకులు రంగారెడ్డి, సంజీవరెడ్డి, సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, పాశం నరసింహారెడ్డి, సుజాతరమణ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

మిర్యాలగూడ క్రైం, 27 ప్రభాతవార్త

స్వచ్ఛంద సేవా ముసుగులో మీ వెనుక ఉన్న ఉద్దేశం పదవి కాంక్ష తప్ప మరొకటి కాదని, మిర్యాలగూడ ఎమ్మెల్యేగా రెండు సార్లు బాధ్యులు చేపట్టిన స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నారని, అలాంటి అభివృద్దిని జీర్ణించుకోలేని వ్యక్తి ఎమ్మెల్యే వ్యక్తిగత దూషణలకు పాల్పడడం సరైంది కాదని బిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అమనగల్లులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్‌జోడోయాత్రలో మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్ లీడర్ బిఎల్ఆర్ ఎమ్మెల్యే భాస్కర్‌రావును వెన్నుపోటుదారు, మోసగాడని విమర్శించడం గర్హనీయమన్నారు. పారిశ్రామికవేత్తను గుమస్తా అనడం పిచ్చితనమని, వ్యాపారపరంగా లక్షల రూపాయలను పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నారన్నారు. భాస్కర్‌రావును విమర్శించే స్థాయి బిఎల్ఆర్‌ది కాదని, వ్యక్తిగత విమర్శలు చేస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయన్నారు.

## వ్యక్తిత్వ వికాస నిపుణులచే విద్యార్థులకు అవగాహన

నాగారం 27 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు శశికాంత్‌చే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష సమయంలో విద్యార్థులు భయాందోళనలు వీడి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని విద్యార్థులలో అవగాహన కల్పించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సలహాలు సూచనలు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి:

మోతె, మార్చి 27, ప్రభాతవార్త:




విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వలన చురుకుగా ఉంటారని ఎంపీపీ ఎం. ఆశా తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలలో ముఖ్యంగా హిమోగ్లోబిన్ శాతం తగ్గుతుందని, కావున మహిళలు ముఖ్యంగా పౌష్టికాహారం తీసుకోవాలని దీనితో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ శాతాన్ని వైద్య పరీక్షలు చేసి చూశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లారావు, ఎంపీడీఓ వెంకటచారి, వైద్యాధికారి నాగరాజు, సీడీపీఓ శ్రీవాణి, వ్యవసాయ అధికారి అరుణ, అంగన్వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, మంగతాయి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి: గంగాధర్‌రెడ్డి

మోతె, మార్చి 27, ప్రభాతవార్త:



విద్యార్థులు కష్టపడి చదివి తాము ఎంచుకున్న రంగంలో రాణించాలని అసిస్టెంట్ ట్రెజరీ అధికారి యడమ గంగాధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి చంద్రశేఖర్, కందిబండ గోపి, వి. పరిపూర్ణచారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి సంతకు ఆరు లక్షల 50 వేలు ఆదాయం

తుంగతుర్తి, మార్చి 27, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే సంతకు గ్రామపంచాయితీ అధికారులు సోమవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 8 మంది పోటీ పడగా చివరకు ఆకారపు ఎల్లయ్య అత్యధికంగా ఆరు లక్షల 50 వేలకు వేలం పాట పాడి సంతని దక్కించుకున్నారు. గత సంవత్సరము నాలుగు లక్షల 70 వేలకు సంత వేలం పాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంకినేని స్వరూప, రవీంద్రరావు, పంచాయితీ కార్యదర్శి తో పాటు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడ్


తిరుమలగిరి 27 ప్రభాతవార్త



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పఖ్వాడ్ వారోత్సవాలలో భాగంగా మున్సిపాల్టీ కేంద్రంలోని తిరుమలగిరి హైస్కూల్లో అనిమియా క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వందన మాట్లాడుతూ కిశోర బాలికలకు రక్త హీనత రాకుండా సరైన పోషకాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. చిరు ధాన్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని ప్రతిరోజు చిరు ధాన్యాలు తీసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కైరునిస, సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, ఏఎన్ఎం రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు, అంగనివాడి టీచర్లు శోభ, అండాలు, ఫరీదా, అరుణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఇంటి బకాయిలు చెల్లించాలి

తిరుమలగిరి 27 ప్రభాతవార్త



సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి మున్సిపాల్టీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను కోరారు. సోమవారం నాడు మున్సిపాల్టీలోని పలు వార్డులలో పర్యటించి మొండి బకాయిలను సకాలంలో చెల్లించాలని ఇంటి యజమానులకు నోటీసులు అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, బిల్ కలెక్టర్లు పాండు, యాదగిరి, రాజేందర్, ఉమేష్, సోంమల్లు, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయునీలు

నాగారం 27 ప్రభాతవార్త



ఈ నెల 24, 26 తేదీలలో హైదరాబాద్‌లోని ఉస్మానియా ప్రాంగణంలో ఆంధ్రా మహిళ సభ కాలేజిలో ఉపాధ్యాయ విద్యలో నాణ్యత నైపుణ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయినీలు కె.రోజా, కె.సెరీనా పాల్గొన్నారు. ఈ సదస్సులో విద్యాశాఖకు సంబంధించిన జాతీయ నాయకులు సిటియు ప్రొఫెసర్ ఎన్‌సిఈఆర్‌టి ప్రముఖులు వివిధ విద్యారంగాలలో ప్రముఖులు పాల్గొని మార్పు చెందుతున్న సమాజంలో విద్యార్థుల సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకోని ఉపాధ్యాయ విద్యా భోధనలో తీసుకోవాల్సిన మార్పుల గురించి చర్చించారు.

## ఎర్ర సోమయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఏపూరి

తిరుమలగిరి 27 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర సోమయ్య మరణించిన విషయం తెలుసుకున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమ పార్టీ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న, చింతకుంట్ల పరమేష్, శ్రీను, సందీప్, పరుశరాములు, ఉపేందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 27 (ప్రభాతవార్త)



ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీపార్క్ సెంటర్‌లో సీనియర్ కళాకారులు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ అధ్యక్షతన ప్రపంచ రంగస్థల దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కళాకారులు మాట్లాడుతూ గాంధీపార్క్ సెంటర్‌ను కళారంగానికి కావలసిన హంగులతో ఏర్పాటు చేసి రంగస్థల ప్రదర్శనలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. అర్హులైన పేద కళాకారులకు రామస్వామి గట్టు వద్ద ఇల్లు ఇప్పించాలని, కళాసంస్థలకు మైక్‌లు, కర్టెన్లు, సంగీత పరికరాలు, మేకప్‌సామాన్లు తదితర వస్తువులకు లోన్లు మంజూరు చేయాలని, అర్హులైన కళాకారులకు పెన్షన్‌మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మే నెలలో నాలుగు రోజులపాటు జానపద నృత్యాల పోటీలు, దప్పులు, చిడతలు, భజన కార్యక్రమాలు, పలు నాటక ప్రదర్శనలు నిర్వహించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రముఖ కళాకారులతోపాటుగా సినీ రంగ కళాకారులను, ప్రముఖులను ఆహ్వానించి అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు బాచిమంచి కొండన్న, చెప్పిడి భిక్షం , ధూళిపాళ రామకృష్ణ, గోవిందు,బత్తిని మల్లయ్య,సోమగాని రామన్న, కొట్టు బాబు, భద్రాచలం, ఎం.రమేష్, బద్రి, జి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె.జాన్‌సైదా, అన్నమ్మ,గొట్టె ముక్కల రాములు, రాజా, గుండా రమేష్, వి.రంజిత్, జెవిఎల్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

## నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

వలిగొండ (ప్రభాతవార్త):



వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిదిలావస్థకు చెరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 15 ఫైనాన్స్ నిధులు 1,56 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి జగదీశ్వర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజలకోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పీసీ ఈఒ కృష్ణారెడ్డి, భువనగిరి జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర, చౌటుప్పల్ ఇంచార్జ్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి కే.మల్లికార్జున్‌రావు, డిప్యూటి డిఎంహెచ్ఓ యశోధ, కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సుమాన్ కల్యాణ్, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, స్థానిక సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోధ, పల్లేర్ల భాగ్యమ్మ రాజు, ఉపసర్పంచ్ మైస్లా మచ్చగిరి, మచ్చగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో పోషన్ పక్వాడ కార్యక్రమం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేటలో పోషన్ పక్వాడ కార్యక్రమం సోమవారం నిర్వహించిన సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలను నిర్దేశించి గ్రామసర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం మాట్లాడుతూ.. చిరుధాన్యాలను ప్రతిరోజు ఆహారంలో తీసుకోవాలని, అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ పిల్లలకు ప్రదర్శనలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలను, తాజా ఆకు కూరలను, కూరగాయలను, పండ్లను చూపించి వాటిలో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెమాల, బూర్గు మహేందర్‌రెడ్డి పిల్లలు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ప్రతిరోజు చిరుధాన్యాలతో ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తప్పకుండా తీసుకొని భవిష్యత్తులో మంచి ఆరోగ్యవంతులుగా తయారు కావాలని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త అనిత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్ పిల్లల చేత పోషణ్ పక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతి, భారతి, చంద్రకళ, భాగ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## మండలం కోసం 230వ రోజు చేపట్టిన దీక్షలు

రాజాపేట (ప్రభాతవార్త):




రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతు సోమవారం 230వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు. కాల్వపల్లి నివాసులు ఇంజ నరేష్, ఇంజ కృష్ణ, గంధమల్ల వెంకటేశం, చల్లురిచిన్న పోచయ్య, శ్రీశేలం యాదవ్, వడ్లకొండ నారాయణ, శ్యామల భాస్కర్, బల్లనరహరి, కలకుంట్ల కొమురయ్య, గోళికిరణ్, బొమ్మ నరేష్, కటకం నరేష్, కటకం గణేష్, గొట్టిపాముల శ్రీనివాస్, గుర్రం సిద్దిరాములు, లెల్లెపటి పాపిరెడ్డి, బండెల యదగిరి, ఎదునూరి ప్రభాకర్, లెల్లపాటి నర్సి రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, ఎస్‌కే.హుసేన్, తాటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటు లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జేఏసీ) అఖిల పక్షల నాయకులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్ళచెరువు మార్చి 27 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, ప వంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా న్నరు.

## అంగన్‌వాడీ కేంద్రాల పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 27 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత అన్నారు. ఆమె సోమవారం పాత నేరేడుచర్లలోని అంగన్‌వాడీకేంద్రంలో నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ కార్య క్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడీ కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహారం తీసుకొని పోషకాహారం లోపం లేకుండా పిల్లలను పెంచాలని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. చిరుధాన్యా లు, తక్కువ ఖర్చు, ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాత నేరేడుచర్ల అంగన్‌వాడీ టీచర్ ఎడవెల్లి పద్మ, తీగల కరుణ, జ్యోతి, మల్లిక, ధనమ్మ, నూకల పద్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌దిన్న ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయవద్దు

### - పెంచికల్‌దిన్న మాజీ సర్పంచ్ క్రాంతికుమార్

నేరేడుచర్లరూరల్ మార్చి 27 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న ఉన్నత పాఠశాలలో గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయవద్దని గ్రామ మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పెంచికల్‌దిన్న గ్రామంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్న అధికారులు ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. పాఠశాల ఆవరణలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు అసౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ సెంటర్, వాటర్‌ట్యాంక్, మిషన్ భగీరథ నిర్మాణం చేశారనివీటి వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ:హామిని గుర్తించి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం రఘునాథపురంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని క్లస్టర్ గ్రామాల నుండి పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల సమన్వయ కర్త గొల్లపల్లి రామ్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం రఘునాథపురం గ్రామంలో ఏర్పాట్ల పరిశీలన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంతో క్యాడర్లో నూతన ఉత్తేజం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, రఘునాథపురం బిఆర్ఎస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు


అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అర్వపల్లిలో సోమవారం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుంబం ఉషారాణినాగరాజు, వార్డు సభ్యులు యాగానందం, రామ్మూర్తి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు పున్న హరిప్రసాద్, నాయకులు కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంబం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత

అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగుతో పాటు ఇతర సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆట, పాట, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుంబం ఉషారాణినాగరాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మీ, పోతరాజు శిరీష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బి నగర్‌లో దొంగతనం

గరిడేపల్లి మార్చి 27 ప్రభాతవార్త



మండలంలోని ఎల్‌బినగర్ గ్రామంలో దొంతిరెడ్డి నరేందర్‌రెడ్డి ఇంటిలో చోరీ జరిగింది. ఆదివారం హైద్రాబాద్ వెళ్లి నరేందర్‌రెడ్డి తన ఇంటి బేడం తొలగించి ఉండటంతో లోపలకు వెళ్లి చూడగా బెడ్‌రూం వగులగొట్టి అందులో ని వస్తువులను, కొంత నగదును దొంగిలించినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. కొండల్‌రెడ్డి తన సిబ్బందితో వెళ్లి నరేందర్‌రెడ్డి ఇంటిని పరిశీలించగా బీరువాలో వెండి ప్లేట్, వెండి కుందులు, వెండి గిన్నె,బంగారపు దిద్దులు, ఇతర బంగారం వస్తువులు, రూ.2 వేల నగదు దొంగిలించినట్లు నరేందర్‌రెడ్డి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండల్‌రెడ్డి తెలిపారు. నరేందర్‌రెడ్డి తండ్రి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కోసం హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు నరేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటిలో ఎవరు ఉండటం లేదనే విషయాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు.

## రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

ఆలేరు, మార్చి 27, ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘం 8వ వార్డు భరత్‌నగర్‌కు చెందిన కటకం బాలరాజు కృష్ణ ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వయసు 25 రైల్వే గేటు ఆవరణంలో మటన్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇంకా వివాహాం కాలేదు. భువనగిరి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

## నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని రాస్తారోకో

ఆలేరు, మార్చి 27, ప్రభాతవార్త:





ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని వీడియో రికార్డింగ్ లేకుండా డ్రా తీశారని దరఖాస్తు దారులు, కౌన్సిలర్ గుత్తా శమంతక రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆలేరు మున్సిపాలిటీలో రైల్వే గేట్ ఆవరణలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు. అనంతరం స్థానిక ఎస్ఐ ఇద్రిస్ అలి నచ్చ చెప్పడంతో రాస్తారోకో విరమించారు. అనంతరం దరఖాస్తుదారులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శమంతకరెడ్డి మాట్లాడుతూ స్థానిక తహశీల్దార్ తన ఇష్టనుసారంగా అధికార పార్టీకి చెందిన నాయకులకు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. అఖిలపక్ష నాయకులు పిలవకుండా డ్రా తీశారని లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మొరిగాడి రమేష్, ఎండీ సలీం, గుజ్జా కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అర్వపల్లిలో సోమవారం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుంబం ఉషారాణినాగరాజు, వార్డు సభ్యులు యాగానందం, రామ్మూర్తి, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరబోయిన వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు పున్న హరిప్రసాద్, నాయకులు కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, కుంబం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి: సీనియర్ సివిల్ జడ్జి దీప్తి

అర్వపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:



మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ బి. దీప్తి అన్నారు. సోమవారం దిశ గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో నాగార్జున డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం గొల్లబోయిన పుష్పలత స్మారకార్థం ఇంటర్ యూనివర్సిటీ జాతీయస్థాయిలో, ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ గంజి భాగ్యలక్ష్మీ డైరెక్టర్ మల్లేశం, నాగెల్లి శంకర్, విద్యార్థులు ఆర్.త్రివేణి, అంజలి, కృష్ణవేణి, ఝాన్సీ, శ్రేయ, సుజిత తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధికి విశేష కృషి: దొంతిరి సోమిరెడ్డి

ఆలేరు, మార్చి 27, ప్రభాతవార్త




: పాడి రైతుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మదర్‌డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి అన్నారు. సోమవానం కొలనుపాక గ్రామంలో పాడి రైతులకు మదర్ డైరీ సహకారంతో ఉచిత గడ్డి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార యూనియన్ లిమిటెడ్ మదర్ డైరీ వారు అమలుపరుస్తున్న సబ్సిడీలను పాడి రైతులంతా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం డైరెక్టర్లు కే అనసూర్య, జి.మహేందర్, ఎం. ఎల్లయ్య, ఏ చంద్రమౌళి, డి. శంకర్‌రెడ్డి, బి. పెద్దాపురం, జి. సోములు, బి. కలమ్మ, సంగం వేతన కార్యదర్శి కే. సురేందర్‌రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు, మార్చి 27, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో ఏప్రిల్ 6న వీరహనుమాన్ విజయోత్సవ ర్యాలీ విశ్వహిందు పరిషత్ బజరంగ్‌దళ్ పట్టణ అధ్యక్షులు బింగి భాను ఆధ్వర్యంలో సోమవారం రామకృష్ణ విశ్వవిద్యాలయంలో వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీ గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చంద్రగిరి వెంకటేష్, బండిరాజుల శంకర్, బోట్ల సంపత్ మర్ల సాయి, రామకృష్ణ, అభిరామ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలంటూ చల్లూరు రైతుల వినతి

**రాజాపేట ప్రభాతవార్త:**
యాదాద్రి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో చల్లూరు ప్రజాసేవా సమితి రైతుల పక్షాన, గ్రామరైతులు గంధమల్ల ప్రాజెక్ట కుడి కాలువ కెనాల్ ఆయకట్టు కింద చల్లూరి గ్రామ రైతులు భూసేకరణ చట్టం కింద భూమిని ప్రాజెక్టుకు స్వచ్ఛందంగా రైతులు ఇవ్వగా భూమికి ఇంతవరకు చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వలేదని, ధరణి పోర్టల్ నందు భూమి రికార్డు తొలగించి వేసిరాని, భూమికి రైతుబంధు కూడా పొందలేక రైతులు తీవ్ర ఆగ్రహంతో, భూమిని తమ అవసరాలకు అమ్ముకుందామన్న అమ్మడానికి వీలు లేకుండా చేసారని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత ఆరు సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేక ప్రజాసేవ సమితి ప్రధాన కార్యదర్శి పోతురాజు శేఖర్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి దరఖాస్తు ఇచ్చినట్లు చెప్పారు. దీనిపై స్పందించి ఎడల కలెక్టర్‌రేట్ ఎదురుగా ధర్నా పెద్ద ఎత్తున చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు మినబాల మల్లయ్య, కీర్తి నాగేష్, నంగునూరు లక్ష్మీనారాయణ, గుమ్మల ప్రభాకర్, బింగి ప్రభాకర్, బింగి ఐలయ్య, పెండెం ప్రభాకర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బాలయ్యకు రూ.17,500, బద్దు తండాకు చెందిన గుగులోతు విమలకు రూ.30వేలు, గుగులోతు కోమటికి రూ.57వేలు, గుగులోతు హనుమంత్‌కు రూ.37వేలు, మాదాపూర్ గ్రామానికి చెందిన ధనావత్ లలితకు రూ.50వేలు, కడ్డీల బాయికి చెందిన పసుల కల్పనకు రూ.20వేలు, సంగ్యతండకు చెందిన రుణావత్ లలితకు రూ.40వేలు, గంధమల్ల గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్‌కు రూ.32,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ హరినాయక్, నాయకులు భాస్కర్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
సీసీ కెమెరాలీ ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు సహకరించాలని తుర్కపల్లి ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ కోరారు. సోమవారం మండలంలోని బద్దుతాండ, ములకలపల్లి గ్రామాలలో దొంగతనాలు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం బద్దూ తండా సర్పంచ్ సురేష్ రూ.లక్ష, ములకలపల్లి గ్రామసర్పంచ్ ఇమ్మడి మల్లప్ప రూ.50వేలు అందజేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, నాయకులు భాస్కర్ నాయక్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



**చిట్యాల రూరల్, మార్చి 27 ప్రభాతవార్త**
పరీక్షలు రాసేటప్పుడు భయం వీడితే మీరే విజేతలని ఎస్ఆర్ ఫౌండేషన్ చైర మన్ ఏనుగు స్వాతి రఘుమారెడ్డి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఏప్రిల్ 3 నుండి జరుగుతున్న పరీక్షల నేపథ్యంలో ఎస్ఆర్ ఫౌండేషన్‌ఖ ఆధ్వర్యంలో చైర్మన్ ఏనుగు స్వాతి రఘుమారెడ్డి సోమవారం విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో పరీక్షలు ఒక భాగమని, వాటిని ఇష్టపడి అధిగమిస్తే ఉజ్వల భవిత మీ సొంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, విద్యా కమిటీ చైర్మన్ కాటం లింగస్వామి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య, నాయకులు అంతటి నర్సింహ, గోలి గణేష్, ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, దేశబోయిన మల్లేష్, కంచుకొమ్ముల శ్రీను, కొప్పుల నవీన్‌రెడ్డి, అంశాల శ్రవణ్‌కుమార్, రూపని అజిత్, దేవరపల్లి నవీన్‌రెడ్డి, బైకాని స్వామి, కొండ రాజు, వడ్డేపల్లి ఉపేందర్, చిన్నం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పరిరక్షణ దీక్షలో పాల్గొన్న నాయకులు



**చిట్యాల, మార్చి 27 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడానికి చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. యాత్రలో రాహుల్ గాంధీకి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష ఆదరణ లభిస్తుండడంతో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత ప్రకటించిందన్నారు. నల్లగొండలో నిర్వహించిన ఈ దీక్షలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాపేటలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రాండ్ హోటల్‌ను ప్రారంభించిన ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలో నూతన గ్రాండ్ హోటల్‌ను సోమవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోరేడ్డి వనజ హనుమంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ బోరెడ్డి రామిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పోతరాజు జాంగిర్, నాయకులు బోరెడ్డ పాపయ్య, ఆకుల దేవయ్య, రొయ్యల మల్లయ్య, ఎండి.జాంగిర్, కోట బిక్షపతి, బండారి యాదగిరి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల, మార్చి 27 ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నేడు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జిట్టా చంద్రకాంత్ తెలిపారు. స్థానిక బిఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో చిట్యాల మున్సిపాలిటీతో పాటు వట్టిమర్తి, వనిపాకల, నేరడ, ఎలికట్టే, తాళ్లవెల్లంల, వేంబాయి, ఉరుమడ్ల గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తు_న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మఠంపల్లి మార్చి 27 ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపాలెం గ్రామానికి చెందిన చలికంటి పాపయ్య (52) వ్యక్తిగత పనుల నిమిత్_ం ద్విచక్ర వాహనంపై మఠంపల్లికి వస్తుండగా మార్గమధ్యలో మఠంపల్లి నుండి రఘునాథపాలెం వైపు వెళుతున్న టాటా ఏసి వాహనం అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో పాపయ య్ అక్కడికక్కడే



మృతి చెందాడు. పోస్ట్‌మార్టమ్ నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హుటాహుటిన హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి వెళ్లి ప్రమాద వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పాపయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గతంలో రఘునాథపాలెంలో ప్రైవేట్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యనందించినపాపయ్య గ్రామస్థులందరికీ సుపరిచితుడు. ఆయన మృతి చెందటం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పోషకాహారంతోనే ఆరోగ్యం పదిలం

**చిట్యాల రూరల్, మార్చి 27 ప్రభాతవార్త**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, తాళ్లవెల్లంల, వనిపాకల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహారం సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరణలు చేసి పోషకాహారంపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు, చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రల్లో అధిక పోషకాలుంటాయన్నారు. వీటిని ఆహారంగా తీసుకుంటే విద్యార్థులు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో పోషక లోపాలను నియంత్రించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరుమడ్ల సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లవెల్లంల పంచాయితీ కార్యదర్శి మాధవరెడ్డి, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు అంజమ్మ, లలిత,



ధనమ్మ, నాగమణి, ధనలక్ష్మి, మేడి జానకమ్మ, ఆశా కార్యకర్తలు పుష్పలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తంకు ఉగాది నంది పురస్కారం

**చిట్యాల రూరల్, మార్చి 27 ప్రభాతవార్త**

పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ శతజయంతి సందర్భంగా కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో నటరాజ నృత్య వైభవం శోభకృత్ నామ సంవత్సర ఉగాది నంది పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని హైద్రాబాద్ జిల్లా బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈ పురస్కారానికి చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన జెర్రిపోతుల పురుషోత్తం ఎంపికయ్యారు. ఆక్యుపంక్చర్, మల్టీథెరపీ ద్వారా దీర్ఘకాలిక సమస్యలను తక్కువ కాలంలోనే నయం చేస్తూ పేద ప్రజలకు ఉచితంగా సేవలందించి విశేష కృషి చేస్తున్న ఆయనకు నంది పురస్కారం లభించింది. ఈ ఉగాది నంది పురస్కారాన్ని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, ప్రముఖ జ్యోతిష్య దైవజ్ఞశర్మ, సినీ నిర్మాత, సామాజికవేత్త మురళీధర్‌లు



శాలువాతో ఘనంగా సత్కరించి, నంది పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటి జయలక్ష్మి, సినీ గేయరచయిత రాంబాబు, యువ హీరో, బిగ్‌బాస్ ఫేమ్ సోహెల్, సురేందర్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

**చిట్యాల, మార్చి 27 ప్రభాతవార్త**

గ్రామపంచాయితీలో పనిచేస్తున్న కార్మికుల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని ఎస్సీ మోర్చా మండల కమిటీ అధ్యక్షుడు పోలిమేర రామ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదారు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్య కార్మికులకు రూ. 16500, బిల్ కలెక్టర్‌లకు రూ. 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22,750 వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో లాజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్ధుడు, పార్టీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి



నరసింహగౌడ్, చికిలంమెట్ల అశోక్, గంజి గోవర్ధన్, పీకే వెంకన్న, పాపాని వాసుదేవ్, అశోక్, శ్రవణ్, కుమార్‌చారి, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నూతన మార్కెట్ కమిటి చైర్మన్‌కు సన్మానం



**హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 27 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తల్లిగారు దొంతగాని లక్ష్మమ్మ నూతన మార్కెట్ కమిటి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సోమవారం మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎరగాని రామస్వామిగౌడ్ నూ తన మార్కెట్‌కమిటి చైర్మన్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల గౌడ సంఘం నాయకులు, గౌడ విద్యార్ధిసంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎరగాని కిరణ్‌గౌడ్, గంధసిరి స్వామిగౌడ్, గుండు వెంకట్‌గౌడ్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**నడిగూడెం, మార్చి 27 ప్రభాతవార్త**



పోషక అభియాన్‌లో భాగంగా పోషక పక్షాన్ని పురస్కరించుకుని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, డిబేట్ తదితర పోటీలను నిర్వహించారు. ఇంటర్నేషనల్ మిల్లెట్స్ సంవత్సరంలో భాగంగా పలు అంశాలపై పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులను ప్రధానం చేశారు. తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, ఐసిడిఎస్ సీడీపీవో విజయచంద్రిక బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చక్కగా చదువుకుని రాణిస్తారన్నారు. పౌష్టికాహార ప్రాధాన్యతను తెలియజేశారు. విద్యార్థులు చిరుధాన్యాలను పోషకాహారంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రామలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ రేణుక, వసంత, సూపర్‌వైజర్ రజిని, అంగన్‌వాడీ టీచర్లు కొండలమ్మ, స్వర్ణకుమారి, సవిత, కవిత, శకుంతల, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశం కల్పించాలని వినతి

**నడిగూడెం, మార్చి 27 ప్రభాతవార్త**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించాలని మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన కుంభజడ సుగుణమ్మ కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించినట్లు పేర్కొన్నారు. గతంలో పలు పర్యాయాలు ప్రజాప్రతినిధులకు కూడా విన్నవించానన్నారు. 10వ తరగతి పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న తన కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నందున జీవనం భారంగా తయారైందన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి ఉద్యోగావకాశం కల్పించాలని సుగుణమ్మ కోరారు.

# ఐకెపి కేంద్రాలు ప్రారంభించాలి

**నడిగూడెం, మార్చి 27 ప్రభాతవార్త**

యాసంగి వరి పంట చేతికొస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో ఐకెపి కేంద్రాలు ప్రారంభించాలని మండల టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు కోరారు. ముందుగా యాసంగి వరి సాగు చేసిన రైతులు వరి కోతలు ప్రారంభించారన్నారు. గ్రామాల్లో రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ఉండేందుకు గాను ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. గతంలో సకాలంలో ఐకెపి కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు నష్టపోయారన్నారు. బావులు, బోర్ల కింద వరి సాగు చేసిన రైతులు వరి కోతలు ప్రారంభించారన్నారు. ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత

**కోదాడ రూరల్, మార్చి 27 ప్రభాతవార్త**



కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ దంపతులు నారపరాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్యలు సోమవారం రెండు కుటుంబాలకు గతంలో చనిపోయిన కొప్పుల కృష్ణారెడ్డి, వెల్దినేని ప్రకాష్ ఫోటోగ్రాఫర్‌ల కుటుంబాలకు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా కొంత మందికి ఆర్థిక సహాయం అందజేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో తమ తోటి ఫోటోగ్రాఫర్లుగా పనిచేసిన కృష్ణారెడ్డి, ప్రకాష్‌ల కుటుంబాలకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరు బసవయ్య, దారాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

**కట్టంగూర్, మార్చి 27 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన కట్టంగూర్, అంబేద్కర్‌నగర్, ఇందిరమ్మ కాలనీలోని పలువురి కుటుంబాలను సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన, అనారోగ్యానికి గురై ఇంటివద్ద చికిత్సపొందుతున్న పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, మర్రి రాజరత్నం,గూనల లింగయ్య, గోశిక అంజన్‌కుమార్, చెరుకు శ్రీను, మాతంగి యాదయ్య, కానుగు శ్రీను, కోమటి దశరథ, మేడి నాగరాజు, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే సంఘ అభివృద్ధి

కోదాడ టౌన్, మార్చి 27 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సహకార సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ పిఎసిఎస్ ఛైర్మన్ ఆవుల రామారావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఛైర్మన్ ఆవుల రామారావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాలకవర్గం ఏర్పడిన మూడు సంవత్సరాల కాలంలోనే రూ. 8 కోట్లతో నడుస్తున్న సొసైటీని రూ. 25 కోట్ల టర్నోవర్‌కు తీసుకెళ్లామన్నారు. కోటి రూపాయలతో సంఘ పరిధిలోని గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోదాంల నిర్మాణం చేపట్టామన్నారు. రూ. 90 లక్షలకు పైగా తక్కువ వడ్డీకే బంగారంపై రుణాలు అందజేశామన్నారు. అంతే కాకుండా అన్ని వర్గాల వారికి బ్యాంకులో లాకర్ సౌకర్యం కల్పించామన్నారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను 90 శాతం రికవరీ చేయడం జరిగిందని, గుడిబండ గ్రామంలో రెండు ఎకరాల స్థలంలో 2000 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి నాబార్డుకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సహకారంతో కోదాడ పిఎసిఎస్‌ను జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేందుకు తమ పాలకవర్గం తీవ్రంగా అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ బుడిగెం నరేష్, డైరెక్టర్లు కమతం వెంకటయ్య, ఒరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, గుండపునేని ప్రభాకర్‌రావు, గుజ్జ బాబు, కాసాని రమాదేవి, శెట్టి శ్రీనివాసరావు, బొర్ర చంద్రమౌళి, వట్టె సీతారామయ్య, బాణోతు గోబ్రా, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, సీఈవో మంద వెంకటేశ్వర్లు, రైతులు వేముల రాముడు, బొల్లు ప్రసాద్, సీతయ్య, రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

కోదాడ రూరల్, మార్చి 27 ప్రభాతవార్త




కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నడిగూడెం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన నీలకంఠం రాకేష్ అనే డ్రైవర్ రెండు నెలల క్రితం చిలుకూరు – హుజూర్‌నగర్ ఎన్నెస్పీ కాలువ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద భీమా నుండి మంజూరు అయిన రూ. 5 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన ఎంతో మంది డ్రైవర్లు ప్రాణాలు కోల్పోతున్నారని, తద్వారా వారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయన్నారు. వారి బతికి ఉన్న కాలంలో కూడా జీవిత భీమా తట్టుకోలేని పరిస్థితి వారిదన్నారు. అలాంటి వారికి ముఖ్యమంత్రి కెసిఆర్ డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని 2015లో వారికి రూ. 5 లక్షల ప్రమాద భీమా అమలుచేయడం జరిగిందన్నారు. ఈ డ్రైవర్ ప్రమాద భీమాకు ముఖ్య ఉద్దేశ్యం డ్రైవింగ్ లైసెన్స్ వ్యాలిడిటీ కలిగిన ప్రతి డ్రైవర్‌కు ఈ భీమా వర్తిస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ప్రతి డ్రైవర్ విధిగా భావించి లైసెన్స్ తీసుకుని వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌కెవి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడచర్ల సత్యనారాయణగౌడ్, గ్రామ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, ఎంపిటిసి గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, మార్చి 27 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మందూరు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని వాయిలసింగవరం గ్రామంలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోకపోవడం వలన ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యంగా చేయకుండా కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలన్నారు. కళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శుక్లాలు ఏర్పడి ఆపరేషన్లకు దారి తీస్తాయని వాటిని ప్రారంభంలోనే ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలోని కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా అందించే మందులు వాడుతూ కళ్లను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర రజిత, జడ్పీటీసీ కొణతం ఉమ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు లక్ష్మీప్రసన్న, రాగమౌనిక, అచ్చామ్‌నాయక్, ఉపసర్పంచ్ బుర్ర స్రవంతి, కార్యదర్శి మౌలానా, ఎఎన్‌ఎం కిరణ్‌కుమారి, నాగేంద్ర, ప్రధానోపాధ్యాయుడు శేఖర్, కనకయ్య, కొల్లు సుబ్బారావు, గురవయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, మార్చి 27 ప్రభాతవార్త



బిఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బిఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఈనెల 31న కట్టంగూర్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. కట్టంగూర్ మండలంలోని 12 గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అభిమానులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, జడ్పీఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై దిగ్విజయం చేయాల్సిందిగా చిరుమర్తి పిలుపునిచ్చారు. మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ పోగుల నర్సింహ, నాయకులు వడ్డె సైదిరెడ్డి, పాలడుగు హరికృష్ణ, తవిడబోయిన భవాణి, గాజుల బుచ్చమ్మ, ముప్పిడి యాదయ్య, జహంగీర్, రాములు, ఊట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీకి మద్దతుగా దైద ఆధ్వర్యంలో కాంగ్రెస్ ర్యాలీ

కట్టంగూర్, మార్చి 27 ప్రభాతవార్త



రాహుల్‌గాంధీ గారి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లేనని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ విమర్శించారు. సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీకి మద్దతుగా ర్యాలీ నిర్వహించి ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు ఏమన్నారు ఇండియాని దోచుకున్న దొంగలు లలిత్ మోదీ, నీరవ్ మోదీలను దొంగల్ని దొంగలు అన్నారు అది తప్పా అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ గారి పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే పునరుద్ధించాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలపార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, మాజీ మండలపార్టీ అధ్యక్షులు వల్లపు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కట్టంగూర్ పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, పందెనపల్లి సర్పంచ్ గద్దపాటి రాములు, మాజీ ఎంపీటీసీలు చింత వెంకటనర్సు, అమరోజు నరసింహ, గౌడ సంఘం అధ్యక్షులు కొంపల్లి యాదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు దిలీప్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి స్వామి, నంద్యాల అంజిరెడ్డి, చింతమల్ల సైదులు, నంద్యాల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు కాపుగంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్, ఊట్కూరి శ్రీను, ఎరుకల లక్ష్మీనారాయణ, గోగికార్ చంద్రశేఖర్, దేవేందర్, అయితగోని నరసింహ, నర్సింగ్ సైదులు, కిరణ్, రామలింగం, వెంకటనారాయణ, యం. డియాసుఫ్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం

కట్టంగూర్, మార్చి 27 ప్రభాతవార్త



విద్యార్థులకు పౌష్టికాహారం కొరకు స్వచ్ఛందంగా ముందుకువచ్చి చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరిలు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మార్చి మాసానికి రాగిజావ అందించే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ప్రతిరోజు రాగిజావను అందించే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఎస్‌ఎంసి కమిటీకి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయులు ఎస్. రవికుమార్, స్వరూపారాణి, భార్గవి, పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, నిమ్మల యాదగిరి, మర్రి రాజరత్నం, మేడి నాగరాజు, స్థానికులు మేడి శంకర్, మైనం సైదులు, మేడి వెంకన్న, పేరపాక రవి పాల్గొన్నారు.

# చిరుధాన్యాల్లోనే పోషకాలు

డిండి, మార్చి 27 ప్రభాతవార్త



చిరుధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అన్నారు. పోషణ పక్వాడ్లో భాగంగా సోమవారం మండలంలోని ఎర్రారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో ఈనెల 20వ తారీకు నుండి ఏప్రిల్ 3 వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలపై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

## మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

డిండి, మార్చి 27 ప్రభాతవార్త

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ విమర్శించారు. సోమవారం రోజున డిండి మండలంలోని సింగరాజుపల్లి, తవకులాపూర్ గ్రామపంచాయతీలో హాత్ సే హాత్ జోడోయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం హామీ నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి కలగానే మిగిలిందన్నారు. తొమ్మిదేళ్లు గడుస్తున్నా అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేకపోయిందన్నారు. అరకొరగా నిర్మించిన ఇళ్లను కూడా బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చిందని ఆరోపించారు. అన్ని రంగాల్లో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం పోటీ పరీక్షలను కూడా సమర్థవంతంగా నిర్వహించలేని స్థితిలో ఉందన్నారు. గ్రూప్ 1 రద్దు చేయడం సరి కాదన్నారు. వేలాదిమంది నిరుద్యోగులు డబ్బులు వెచ్చించి కోచింగ్ తీసుకుంటున్నారని, ఎంతోమంది ఏళ్ల తరబడి పరీక్షలకు ప్రిపరేషన్ అవుతున్నారని పేర్కొన్నారు, ప్రశ్నాపత్రం లీకేజీ కారకులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను



భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పిసిసి మాజీ అధికార ప్రతినిధి ఎంఎ సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్ యాదవ్,నాయకులు కిన్నెర హరికృష్ణ, మాణిక్యమ్మ,లక్పతినాయక్ ప్రతాప్‌నగర్ సర్పంచు జరుపల లక్ష్మీతిరుపతినాయక్ పున్న దినేష్,బద్యానాయక్, బలమూరి లక్ష్మయ్య,పీర్‌మహమూద్,హరిచంద్,మూడవత్ మల్లేష్ నాయక్,గడ్డమీది సాయి,ఎదురుల ఆనంద్,జంగా లింగయ్యయాదవ్,జంగా గిరీష్‌యాదవ్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు కంపోస్ట్ ఎరువుతో అదనపు ఆదాయం.

**-పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లుకు ఒక రోజు శిక్షణ**

**-పల్లె ప్రగతి పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

పెద్దఅడిశర్లపల్లి,మార్చి27,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత మ్మకంగా చేపడుతున్న పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాలలో మహాత్మ గాంధి జాతీయ ఉపాధి హామి పథకం క్రింద ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లలో వర్మి కంపోస్ట్ ఎరవుల తయరీ వలన ప్రతి గ్రామపంచాయతికి ఆదనపు ఆదాయం చేకూరుతుందని ఎంపిడివో పరకాల మోహన్‌రెడ్డి అన్నారు,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నాడు మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార ్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు,మల్టీపర్పస్ వర్కర్‌లకు వర్మి కంపోస్ట్‌పై గుడిపల్లి గ్రామపంచాయతీలలో ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని సిబ ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి తడి.పొడి చెత్త సేకారణతో కంపోస్ట్ ఎరువులు తయారు చేసుకోవడం వలన గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయంతో పాటు తెలంగాణ హరితహారంలో నాటిన మొక్కలకు కూడా ఎరువులను ఉపయోగించుకోవచ్చు అని ఆయన అన్నారు. మేజర్ గ్రామ పంచాయతీలకు సంబందించిన వారు మిగిలిన ఎరువులను అదే గ్రామంలోని రైతులకు విక్రయించుకోవచ్చు ఆయన తెలిపారు, వాటి ద్వారా వచ్చే ఆదాయన్నికి సంబందించిన రికార్డులను పంచాయతి కార్యదర్శులు నిర్వహించాలని అన్నారు.ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో జరుగుతున్న పనులు కంపోస్ట్ షెడ్ల,హరితహారం కోసం నర్స రీలో పెంచుతున్న మొక్కల వివరాలను,ఉపాధి హామి పనులను పర్యవేక్షించాలని



ఆయన సూచించారు.గ్రామ పంచాయతీ సిబ ్బంది గ్రామలలోని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత ్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమా పథకాల గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు.రానున్నది వేసవి కాలం కాబట్టి మండలంలోని 31 గ్రామపంచాయతిలో ఉపాధిహామి పనులకు కూలీలు అధిక సంఖ్యలో వచ్చే విధంగా ప్రజలకు అవగాహణ కల్పించడంతో పాటు వారిని పనులకు తీసుకపోవాలని అన్నారు.ఎక్కడైనా పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తించడంలో అలసత్వం వహించినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు.కావున ప్రతిఒక్కరు తమ యొక్క పనులను సమర్ధవంతంగా చేసుకొని మండలన్ని ముందంజలో ఉంచాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సి ంహ్మా,స్థానిక సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి,ఎపివో శ్రీనివాస్,మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి,బోయ సుదాకర్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



మండల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి కొడపర్తి వెంకటేష్ అతని తండ్రి కొడపర్తి ఐలయ్య జ్ఞాపకార్థం అతని తల్లి కోడపర్తి పుల్లమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం పుల్లమ్మను శాలువా గిప్ప ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, కోడపర్తి భాస్కర్, దేవరాయ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టం జరిగిన పోలలాను పరిశీలించిన వ్యవసాయ అధికారి శీల్ప

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



సోమవారం ఆత్మకూరు మండలంలోని ఎల్కబావి, రేనికుంట, మోదుగుంట గ్రామాలలో వడగండ్ల వాన వల్ల పంట నష్టం జరిగిన రైతుల పోలలను మండల వ్యవసాయ అధికారి ఎన్.శీల్ప పరిశీలించారు. నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వంకి పంపించడం జరుగుతుందని ఆమె తెలిపారు. సుమారు 2200 ఎకరాలు వరి, మామిడి పంటలు నష్టం జరిగి ఉండాచ్చు అని ఆమె అంచనా. ఈ కార్యక్రమంలో ఏఈఓ పల్లెపహాడ్ కావ్య, రైతులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

డిండి, మార్చి 27 ప్రభాతవార్త



కాళికమత,పెద్దమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే, నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం కాలియాతండాలో శ్రీశ్రీశ్రీకాళికమత,పెద్దమ్మతల్లి విగ్రహం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్స వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునీతాజనార్ధన్‌రావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచి రమావత్ జుక్కు, ఉపసర్పంచి తేజు, ఎంపిటిసి రామావత్ బుజ్జి పత్యానాయక్, మాజీ సర్పంచి తండు వెంకటయ్య, తండు చంద్రయ్య, తండు శ్రీను, గొడుగు వెంకటయ్య, గోసుల అనంతగిరి,బొల్లు రామకృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, పూజారులు భాస్కర్ వెంకటయ్య లోక్య బావోజి శ్రీను పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి పూజల్లో వడ్త్య రమేష్‌నాయక్

డిండి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలోని బొగ్గులదోన గ్రామపంచాయతీ కాల్య తండాలో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి నూతన ఆలయ ప్రారంభోత్స వ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి తనవంతుగా రూ.41వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బొగ్గులదోన మాజీ ఉపసర్పంచి తేజునాయక్ డిండి మండల కాంగ్రెస్ నాయకులు మూడవత్ మల్లేష్‌నాయక్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్నా దినేష్,డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడవత్ మల్లేష్‌నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు బల్మూరి లక్ష్మయ్య, మైనారిటీసెల్ నాయకులు ఫిర్ మహమ్మద్, ఆంగోత్ గోపాల్, హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ వడ్డెపల్లి రవి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని చౌళ్లరామారం గ్రామానికి చెందిన దర్శనాల ఎల్లమ్మ, ఎలిమినేటి తిరుపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వడ్డేపల్లి రవి సోమవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు లింగాల మధుసూదన్‌రెడ్డి, అల్లం వెంకన్న, నిమ్మనగొటి భాను, చింతల శ్రీశైలం, దుస్సా వెంకన్న, కమ్మంపాటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జానకిపురం ఎంపీటీసీ మొర్రి బాలమ్మ ఇంట్లో జరిగిన పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణంకి రూ.లక్ష విరాళం అందజేత

బొమ్మలారామరం ప్రభాతవార్త:



మండలంలోని సోలిపేట గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణంకి సీనియర్ జర్నలిస్ట్ చిలువేరు రాజమల్లరెడ్డి రూ. 101111 విరాళంగా సోమ వారం సర్పంచ్ పుడూరు నవీన్‌గౌడ్‌కు అందజేశారు. ఉపసర్పంచ్ కె.మోహన్‌రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఎం జనచైతన్య యాత్రకు మాడ్గులపల్లిలో ఘన స్వాగతం

మాడ్గులపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

ఈనెల 17న హన్మకొండలో మొదలైన సిపిఎం జనచైతన్యయాత్ర వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మీదుగా సోమవారం మాడ్గులపల్లి మండలానికి చేరుకోవడం జరిగింది. జనచైతన్యయాత్ర బృందానికి సారథ్యం వహిస్తున్న కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ, మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డిలకు జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జనచైతన్య యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్రంలో బిజెపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కార్మిక, కర్షక సోదరులకు సంబంధించి ప్రజా వ్యతిరేక





నిర్ణయాలను తీసుకుంటుంది అదేవిధంగా భారతదేశవ్యాప్తంగా 2014 ముందు 450రూపాయలు ఉన్న గ్యాస్ ధర ఈరోజు 1250 రూపాయలకు పెరగడం జరిగింది. పెట్రోలు, డీజిల్ అదేవిధంగా రైతులకు ఇబ్బంది పెట్టే విధంగా మోటార్లకు మీటర్లు పెట్టే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా నరేంద్రమోడీ ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడిచినటువంటి ఈ ప్రభుత్వం ప్రాంతాల మధ్య కులాల మధ్య మత విద్వేషాలు సృష్టిస్తూ ప్రజలను విభజిస్తూ పాలించాలనే ఆలోచన చేస్తా ఉంది ఇది ప్రజాస్వామ్యానికి మంచి పద్ధతికాదు అదేవిధంగా రాజ్యాంగ వ్యవస్థలను స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ పరిపాలన సాగిస్తూ ఉంది. ఈదుర్మార్గమైన పాలనపోవాలని రాష్ట్రవ్యాప్తంగా నాలుగు బృందాలు ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలను హక్కులకోసం పోరాడుతూ ఉన్నటువంటి జనచైతన్య యాత్ర ఈనెల 29న ఇందిరాపార్క్ వద్ద ముగుస్తుందన్నారు. ఈయొక్క కార్యక్రమంలో మాడ్గులపల్లి మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, నాయకులు మల్లారెడ్డి చారి, ఎర్ర కన్నయ్య, మేడం రవి, నగెరే కృష్ణయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు,పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

చింతపల్లి,27మార్చి,(ప్రభాతవార్త):

గర్భిణి మహిళలకు, ఎదుగుతున్న పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని నల్లగొండ జిల్లా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్ల విటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ మాసం సందర్భంగా సిడిపివో లావణ్యకుమారి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలకు , పిల్లలకు కావాల్సిన పౌష్టికాహారాన్ని అందించినప్పుడే ఆరోగ్యంతంమైన సమాజాన్ని నిర్మించినవారం అవుతామని అన్నారు. మిల్లెట్లు ఆహారంగా ప్రతి రోజు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ప్రజలకు ,గర్భిణిలకు అవగాహన కలిగించారు. అనంతరం పౌష్టికాహారంలో భాగంగా తీసుకునే మిల్లెట్ల వల్ల గలిగే ప్రయోజనాలపై వ్యాసరసన డ్రాయింగ్, న్యూట్రిషన్ ఫెయిర్ పోటీలు నిర్వహించి, గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. పిల్లలు చిరుధాన్యాల ఆహారం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. అదేవిదంగా మహిళలకు కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, వార్డు సభ్యులు,, ఉపాధ్యాయులు, మాల్ ప్రాథమిక వైద్యాధికారి వంశికృష్ణ, హెచ్ఈవో వెంకటాచారి, అంగన్వాడి సూపర్వైజర్ జ్ఞానేశ్వరి, ఏఎన్ఎం,





అంగన్వాడి టీచర్లు ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు. పోషణ్ పక్షంలో భాగంగా సిడిపివో లావణ్యకుమారి ఆధ్వర్యంలో చింతపల్లి కస్తూరిబా పాఠశాలలో కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించారు. చిరు ధాన్యాలు వాటి

# వైద్యుల కారణమని బాధితుల ఆందోళన

మిర్యాలగూడ క్రైం, మార్చి 27 ప్రభాతవార్త

వైద్యం నిమిత్తం మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయినైన ఓ వ్యక్తి మృతి చెందగా వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బాధిత బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన సంఘటన సోమవారం స్థానిక డాక్టర్స్ కాలనీలో చోటు చేసుకుంది. బాధిత బంధువులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం రాళ్లవాగుతండాకు చెందిన ధీరావత్ మల్లునాయక్(47) అనారోగ్య కారణాలతో ఈనెల 26న స్థానిక డాక్టర్స్ కాలనీలో అంకిత హాస్పిటల్లో చేరారు. కాగా పరిశీలించిన సదరు జనరల్ ఫిజిషియన్ సోమవారం ఉదయం క్షేత్రస్థాయి స్క్రీనింగ్ చేసిన అనంతరం అదే సెంటర్ వద్ద కళ్ళు తిరిగి కిందపడిపోయారు. కొది సేపటికే మళ్ళీ సదరు రోగిని అంకిత నర్సింగ్‌హోమ్‌కు తీసుకొచ్చారు. వైద్య పరీక్షలు కొనసాగిస్తుండగానే రోగి పరిస్థితి విషమించగా ప్రక్కనే బాలాజీ హాస్పిటల్‌కు అంబులెన్స్‌లో స్వయంగా ఎండి డాక్టర్ వెంట ఉండి తరలించారు. అంబులెన్స్‌లో సిపిఆర్ టెస్ట్ చేశారు. ఎమరెన్సీ విభాగం కలిగిన బాలాజీ ఆసుపత్రిలో చివరి ప్రయత్నంగా చేర్చినట్లు చెప్పారని అప్పటికే అతను అంబులెన్స్‌లోనే మృతి చెందాడని బాధిత బంధువులు ఆరోపించారు. రెండు ఆసుపత్రుల మేనేజిమెంట్స్ రోగి మృతదేహాన్ని గంటర్నర పాటు బయటపెట్టకుండా ..మమ్ములను లోపలికి అనుమతించకుండా..ఇబ్బ ందులకు గురి చేశారని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. ఆసుపత్రిలో జాయిన్ కాబడిన రోగి వేగవంతమైన ట్రీట్‌మెంట్ అదించకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే మల్లునాయక్ మృతి చెందాడని బాధిత బంధువులు ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు, బాధిత కుటుంబ సభ్యుల నుంచి పెద్ద మనుషులు.. డాక్టర్స్‌కాలనీకి చేరుకొని న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో ఆందోన విరమించారు.




# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి,27మార్చి, (ప్రభాతవార్త):

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రసూల అన్నారు. మండల పరిధిలోని రామావత్ తండా గ్రామ పంచా యితీలో సోమవారం సర్పంచ్ రామావత్ బంగారి రూపుల నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండా వాసులు ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అవసరమైనవారికి కళ్ల అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్‌నత సూపర్వైజర్ కె.రాణి, పిఎండి మహేష్, డిఇవోమ విక్కి, ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశ వర్కర్లు నాగమణి, మీనమ్మ, బుజ్జి , సెక్రటరీ సంజీవ, ఏఎన్ఎం స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



# ఏకుల సురేష్ క్షమాపణ చెప్పాలి

కొండమల్లేపల్లి,27మార్చి, (ప్రభాతవార్త):

మహిళా సర్పంచ్‌నైన తనపై ఉప సర్పంచ్ ఏకుల సురేష్ పంచాయితిరాజ్ చట్టంపై సర్పంచ్‌కు అవగాహ లేదంటూ విమర్శించడం , అవమానకరంగా మాట్లాడం సరైనది కాదని ఇందుకు ఉప సర్పంచ్ ఏకుల సురేష్ బేషరతుగా తనకు క్షమాపణ చెప్పాలని గ్రామ సర్పంచ్ పంది రుద్రమ్మ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన గ్రామ పంచాయితి జాతీయ అవార్డుల కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల తాను హాజరుకాలేక పోయానని అన్నారు. గ్రామ ప్రథమ పౌరురాలైన నాకు రావల్సిన జాతీయ అవార్డు పత్రాన్ని అధికారులు ఉద్దేశ పూర్వకంగా ఉప సర్పంచ్ ఏకుల సురేష్‌కు ఇచ్చారని, ఈ విషయంపై ఎంపిడివో బాలరాజు రెడ్డిని ఆమె నిలదీశారు. ఈ విషయంపై ఉప సర్పంచ్ ప్రెస్‌మీట్ పెట్టి తనపై విమర్శలు చేశారని ఇందుకు ఉప సర్పంచ్ ఐన ఏకుల సురేష్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో తనకు పాలక వర్గం ఎదుట క్షమాపణ చెప్పాలని , లేదంటే తరువాత జరిగే పరిణామాలకు ఉప సర్పంచ్ బాధ్యవహించాల్సి ఉంటుందని పత్రికాముఖంగా హెచ్చరిస్తున్నానని ఆమె అన్నారు.



# నేడు వాహనాలకు బహిరంగ వేలం : ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా

మిర్యాలగూడ క్రైం, మార్చి 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పరిధిలో వివిధ కేసుల్లో జప్తు చేసిన వాహనాలను ఈనెల 28న ఉదయం 11గంటలకు స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా తమ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో అక్రమంగా మద్యం, బెల్లం రవాణ చేస్తున్న 8 ద్విచక్రవాహనాలతో పాటు ఒక కారును స్వాధీనం చేసుకొని వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం మేరకు నిర్వహిస్తున్న బహిరంగ వేలం సంబంధించి అదనపు సమాచారం కొరకు తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# చిరు ధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం

వెంకటాద్రిపాలెం(మిర్యాలగూడ రూరల్), మార్చి 27 ప్రభాతవార్త

మానవాళి మనుగడకు ప్రమాదంగా మారిన రసాయనిక ఎరువులతో తయారైన ఆహార ఉత్పత్తుల వినియోగం తగ్గించి సేంద్రియ పద్ధతులో సాగు చేసే చిరు ధ్యానాల వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలలో కిశోర బాలికలకు చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం లోపంతో ఏర్పడే రక్తహీనత సమస్యలను అధికమించేందుకు రాగులు, కొర్రలు, అరికెలు, సజ్జలు రోజువారి ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యపాల్, అంగన్‌వాడీ టీచర్లు కవిత, యశోధ,



# ప్రతిపక్షాలను కుట్రలను తిప్పికొట్టాల్సిన భాద్యత కార్యకర్తలదే

అనంతగిరి, మార్చి 27 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో నిర్వహించిన అనంతగిరి మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలకు లేవన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన భాద్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్, తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా మారాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేదన్నారు. ఏప్రిల్ 20 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ముందుగా గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరించి కార్యకర్తల్లో నూతనోత్సవాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, యాకోబ్, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, ఈదుల కృష్ణయ్య, విశ్వేశ్వరరావు, స్థానిక సర్పంచ్ లీలావతి బాబూరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, బిఆర్ఎస్ మండల నాయకులు., అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## ఎమ్మెల్యే భగత్, అడిషినల్ కలెక్టర్ కుష్బుగుప్తా

హాలియా, (ప్రభాతవార్త, మార్చి 27:



రాష్ట్ర ప్రభుత్వం హాలియా మున్సిపాలిటీలో 27 కోట్ల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ కోరారు. సోమవారం ఆయన జిల్లా అడిషినల్ కలెక్టర్ కుష్బుగుప్తాతో కలిసి హాలియా మున్సిపాలిటీలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, మినీ ట్యాంక్‌బండ్, సీతక్క రోడ్డు, డ్రైనేజీ కాల్వ, డిజిటల్ లైబ్రరీ, మినీ స్టేడియం నిర్మాణ పనులను వారు పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం 27 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చేయాలని మున్సిపాల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వారు హాలియా మున్సిపాల్ వార్షిక బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ 10 కోట్ల 20 లక్షల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. ఈసందర్భంగా జనరల్‌బాడీ సమావేశంలో పలు ప్రజాపయోగకరమైన అన్ని తీర్మాణాలను ఆమోదింపచేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కమీషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, అన్నెపాక శ్రీను, చింతల చంద్రారెడ్డి, చింతల దీప్తి, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, యడవల్లి అనుమపనరేందర్‌రెడ్డి, పిల్లి చంద్రకళ, కోఆప్షన్ మెంబర్స్ చాపల సైదులు, సమీనఅన్వరుద్దీన్, డొనిమిక్ రావుల లక్ష్మమ్మ, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 43 ఏళ్ల తర్వాత సొంతూరు చేరిన..మావోయిస్టు అగ్రనేత సత్యంరెడ్డి

మిర్యాలగూడ రూరల్, వ27



అజ్ఞాతం వీడి..అయిన వాళ్ళని కలుసుకొని..గ్రామంలో ఆత్మీయులు, బంధువులు, కుటుంబ సభ్యులతో ఊరి చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ 43 ఏళ్ల తర్వాత సొంతూరు చేరుకున్న మావోయిస్టు అగ్ర నేత గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న.ఉన్నత చదువులు చదువుకొని, కన్న తల్లిదండ్రులకు, ఉన్న ఊరికి ఏదో చేస్తాడని భావించి తల్లిదండ్రులు చదువుల కొరకు పట్నం పంపిస్తే తెలిసి తెలియని వయసులో, నవ సమాజ స్థాపన స్థాపిస్తామంటూ నాటి రాడికల్ ఫ్రతో ఏర్పడిన పరిచయం పీపుల్స్‌వార్ ఉద్యమంలో చేరేలా చేశాయి. అక్కడ నాయకుల ప్రసంగాలు , ఆట, పాటలకు ఆకర్షితులై జన్మనిచ్చిన తల్లిదండ్రులను, ఉన్న ఊరిని విడిచి అటు నుండి అటే అన్నలతో కలిసి అజ్ఞాతంలోకి వెళ్ళిన మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గజ్జల సత్యంరెడ్డి అలియాస్ గోపన్న మావోయిస్టు ఉద్యమంలో చురుకుగా, క్రియాశీలకంగా పాల్గొని, అంచెలంచెలుగా ఎదిగి, పార్టీ దండకారణ్య కమిటీ విస్తరణలో ప్రధాన భూమిక పోషించి కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యత నిర్వహిస్తున్న అయనపై ఉద్యమ సమయంలో పలు రాష్ట్రాల్లో మోపిన కేసుల కొట్టివేత అనంతరం 17ఏళ్ల తర్వాత చత్తీస్‌గడ్ రాష్ట్రం రాయపూర్ జైలు నుండి విడుదలయ్యారు. దీర్ఘకాలం జైలు జీవితం గడిపిన అయన తన సోదరుడి సహకారంతో 43 ఏళ్ల తర్వాత ఆదివారం సొంతూరుకు చేరుకున్నారు. అయనను చూసిన కుటుంబ సభ్యులు ఆనందభాష్పాలతో అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా అయన కుటుంబ సభ్యులు, స్నేహితులతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారితో కలిసి గ్రామం అంతా కలియతిరిగారు. ఎప్పుడో చిన్నప్పుడు ఊరు వదిలి వెళ్ళిన సత్యంరెడ్డిని గ్రామస్తులు, స్నేహితులు పోల్చుకోకపోవడంతో చిన్ననాటి విషయాలను గుర్తు చేస్తూ వారితో కలిసి పోయారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న సమయంలో పీపుల్స్‌వార్‌ను నిషేదించి, నిర్బంధాలు పెరగడంతో కన్నతల్లిదండ్రులు మరణించిన వారిని కడసారి చూసుకునే అదృష్టం లేకపోయింది. ఉద్యమ సమయంలో సహచర దళసభ్యురాలును వివాహమాడిన అయన అమె మృతి చెందడంతో మరో పెళ్ళి చేసుకున్నాడు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1980లో ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్ళిన తాను రాడికల్స్ విద్యార్థి విభాగంలో చేరి అనంతరం పీపుల్స్‌వార్ పార్టీలో చేరి ఉద్యమ సమయంలో పలు నిర్బంధాలను ఎదురొన్నని అనేక సంఘటనలో పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల నుండి పలుమార్లు తప్పించుకున్నట్లు తెలిపారు. కేంద్రకమిటీ నాయకులు నల్ల అదిరెడ్డికి కుడిభుజంగా వ్యవహరించిన తాను పలు ఎన్‌కౌంటర్ల నుండి తప్పించుకొని 2006లో జైలుకు వెళ్ళినట్లు తెలిపారు. పలు రాష్ట్రాల్లో తనపై మోపిన వివిధ కేసుల విచారణ అనంతరం వాటిని దశలవారీగా కొట్టివేయడంతో జైలు నుండి విడుదలైనట్లు తెలిపారు. తన శేషజీవితం కుటుంబ సభ్యులతో కలిసి ఉంటానని, జనజీవన స్రవంతిలో కొనసాగుతానని, మావోయిస్టు పార్టీలకు వెళ్ళేది లేదన్నారు.



# మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 27 (ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనర సిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోసోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవికాలం సమీపిస్తున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట, మార్చి 27, (ప్రభాతవార్త:



వేసవికాలం సమీపిస్తున్నందున సంబంధించి శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, యస్. వెంకట్‌రావుతో కలిసి ప్రజల నుండి విన్నపాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిసిఈఓ సురేష్, కలెక్టరేట్ ఏఓ శ్రీదేవి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మేలైన వైద్యం అందిచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

బీబీనగర్, మార్చి 27 (ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందిచాలన్న లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి సోమవారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్దే లక్ష్యంతో సిఎం కేసిఆర్ తెలంగాణ సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తం చేయడం కోసం బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, స్థానిక ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్క జైపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గోళి పింగల్‌రెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, నారగోని మహేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా,ఎంపిటిసి గాలి నరేందర్‌రెడ్డి, టంటం బార్గవ్, మండల వైద్యధాకిరి యాదగిరి, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.